జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 25 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 170 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:36 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాజ్యాంగాన్ని కాపాడటమే నా బాధ్యత

**రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చుతున్నారు**

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి, జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

దేశంలో ప్రస్తుతం సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, రాష్ట్రాల అధికారాలను హరించి వాటిని కేవలం మున్సిపాలిటీల స్థాయికి తగ్గించే ప్రయత్నాలు

మిగతా1 2లో..

## ఇండియాకు రానున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ త్వరలో భారతదేశాన్ని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. ఆయన పర్యటన తేదీని నిర్ణయించేందుకు ఇరు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నట్లు ఆ దేశ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్‌చుక్ తెలిపారు. గత ఏడాది ఆగస్టులో కైవ్‌ను సందర్శించిన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెలెన్స్కీని భారతదేశానికి

మిగతా 2లో..



# ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం

## లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా తెలంగాణ

- బయోడిజైన్‌కు ఏది మంచి ఉదాహరణ
- దేవుడు గొప్ప డిజైనర్, ప్రకృతి ఉత్తమ గురువు
- తెలంగాణ రైజింగ్ 2047 ప్రధాన లక్ష్యం
- మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ టార్గెట్
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- బయోడిజైన్ ఇన్నోవేషన్ 2025 సమ్మిట్
- ఏఐజీ హాస్పిటల్స్ వేదికగా జరిగిన సదస్సు

ఏ ఆవిష్కరణ అయినా దాని ప్రయోజనం, పనితీరు, రూపం అనే మూడు అంశాలపై ఆధారపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "దేవుడు గొప్ప డిజైనర్, ప్రకృతి ఉత్తమ గురువు. మనం మంచి విద్యార్థులమా కాదా అన్నదే అసలు ప్రశ్న" అని సీఎం అన్నారు. హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్స్ వేదికగా జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025 సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 12లో..

## సినీ పరిశ్రమలో వివాదాలు వద్దు

- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం
- కార్మికుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలి
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూచన
- సీఎంతో సినీ నిర్మాతలు, దర్శకులు భేటీ
- త్వరలోనే సినీ కార్మికులతో సీఎం సమావేశం!

తెలుగు సినీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, టాలీవుడ్ అభివృద్ధికి తన వంత సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమ్మె పరిష్కారానికి సహకరించిన రేవంత్ రెడ్డికి టాలీవుడ్ నిర్మాతలు, దర్శకులు ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ లోని నివాసంలో

మిగతా 2లో..

# సురవరం పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా చేస్తాం

## సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం

- మంత్రివర్గంలో మంచి నిర్ణయం తీసుకుంటాం
- సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణకు తీరని లోటు
- తను రాజీపడని, నిరాడంబర జీవితం గడిపారు
- ఎప్పుడూ సిద్ధాంతపరమైన పోరాటం చేశారు
- సురవరంకు నివాళులర్పించిన సీఎం రేవంత్
- సురవరం సుధాకర్‌రెడ్డికు కన్నీటి వీడ్కోలు
- అధికారిక లాంచనాలతో ముగిసిన అంతిమయాత్ర..
- భౌతికకాయం గాంధీ ఆసుపత్రికి అప్పగింత



నగరంలోని మగ్దూం భవన్‌లో సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణకు తీరని లోటు అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సురవరం సుధాకర్ రెడ్డి జీవితాంతం రాజీపడని, నిరాడంబర జీవితం గడిపారని, ఎప్పుడూ సిద్ధాంతపరమైన పోరాటం మాత్రమే చేశారని గుర్తుచేశారు. కింద స్థాయి కార్యకర్తగా ప్రారంభించి ఎంపీగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసినా ఆయనలో అహంకారం ఎప్పుడూ కనిపించలేదని అన్నారు. "తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సురవరం సుధాకర్ రెడ్డి లేఖ రాశారు. వెంటనే మేం ఆ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాకు సురవరం వన్నె తీసుకొచ్చారని, ఆయన సేవలకు గుర్తుగా అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయియం తీసుకున్నట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. అలాగే, సీపీఐ నాయకుడి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం తగిన సత్కారం అందిస్తుందని రేవంత్ రెడ్డి

మిగతా 12లో..

## స్వదేశీ పరిజ్ఞాన మిస్సైల్ ప్రయోగం సక్సెస్

- దేశ డిఫెన్స్ వ్యవస్థలో మరో మైలు రాయి
- ఒడిశా తీరంలో మిస్సైల్ పరీక్షలు
- ప్రశంసించిన పలువురు ప్రముఖులు



భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రాన్ని చేర్చింది. దేశ రక్షణ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చే క్రమంలో శనివారం ఒడిశా తీరంలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్)

మిగతా 2లో..

## గగన్‌యాన్ ప్రాజెక్ట్‌లో మరో ముందడుగు..

**ఎయిర్ డ్రాప్ టెస్టు విజయవంతం చేసిన ఇస్రో**



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ కోసం చేస్తున్న పరీక్షల్లో మరో ముందడుగు పడింది. మానవ అంతరిక్ష యాత్రలో వ్యోమగాముల భూమికి సురక్షితంగా తిరిగి రావడం కోసం రూపొందించిన పారాచూట్ వ్యవస్థ పనితీరును పరీక్షించేందుకు చేపట్టిన "ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ "ను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని ఇస్రో తన ఎక్స్ ఖాతా ద్వారా తెలియజేసింది. ఈ ప్రయోగం గగన్‌యాన్ మిషన్ విజయానికి ఎంతో ముఖ్యమైందిగా ఇస్రో శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వ్యోమగాములు అంతరిక్షం నుంచి భూమి మీదకు తిరిగి వచ్చే క్రమంలో వారి మాడ్యూల్‌ను వేగాన్ని నియంత్రించి..

మిగతా 2లో..

# నేడు ఓయూకు రేవంత్ రెడ్డి

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- 2 కొత్త హాస్టళ్లు ప్రారంభించనున్న సీఎం
- పటిష్ట భద్రత నడుమ ముఖ్యమంత్రి పర్యటన
- కంచెలు లేకుండా రావాలని విపక్షాలు డిమాండ్



ఉస్మానియా యూనివర్సిటీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేడు రానున్న తరుణంలో ఆదివారం నుంచే క్యాంపస్ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. నిరుద్యోగుల నిరసనలు తలెత్తే అవకాశం ఉందన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సీఎం రేవంత్ భద్రతా చర్యల్లో భాగంగా ఓయూ క్యాంపస్ మొత్తం ఇనుప కంచెల నడుమ ముట్టడి చేసినట్టుగా కనిపిస్తోంది. అడుగడుగునా కంచెలు బిగించి, పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సీఎం పర్యటనను అడ్డుకునేందుకు విద్యార్థులు, నిరుద్యోగులు ప్రయత్నించే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ ఏర్పాట్లపై ప్రతిపక్షాలు ఘాటుగా స్పందించాయి. "ప్రజా పాలన అంటూ ఇనుప కంచెల మధ్య తిరుగుతున్న రేవంత్ రెడ్డి దేనికి సంకేతం?" అంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓయూలో సీఎం పర్యటన చుట్టూ రాజకీయ వేడి పెరిగింది.

మిగతా 2లో..

## త్వరలోనే 6జీ సేవలు ప్రారంభం

**2025నాటికి స్వదేశీ సెమీకండక్టర్ చిప్ కీలక ప్రటకన చేసిన ప్రధాని మోదీ**

ది ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరంలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రకటన చేశారు. ఇండియా 2025 చివరి నాటికి దేశీయంగా తయారు చేసిన మొదటి సెమీకండక్టర్ చిప్‌ను విడుదల చేయనుందని, మేడ్ ఇన్ ఇండియాలో భాగంగా 6జీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంలో

మిగతా 12లో..

## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

**కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్(ఫ్రీ కరంట్) ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అనుమతి తీసుకున్న వినాయక మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందించనున్నారు. ఈనెల 27వ తేదీ నుంచి గణేశ్ ఉత్సవాలు ప్రారంభం కానున్న విషయం విదితమే. మరోవైపు హైదరాబాద్

మిగతా 12లో..

# ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుంది



- గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారు
- హైడ్రాతో హైదరాబాద్ వృద్ధి అతలాకుతలం
- హైడ్రా అరాచకాలతో కుప్పకూలిన రియల్ ఎస్టేట్
- కాంగ్రెస్ లీడర్ల బ్లాక్ మెయిల్ దందాలకై హైడ్రా
- రేవంత్ రెడ్డికి అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ
- దమ్ముంటే రాజీనామా చేసి గెలవండి..
- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కేటీఆర్ సవాల్



పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. రేవంత్ తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల

మిగతా 2లో..

# రోజురోజుకి బలహీన పడుతున్న బంధాలు

- ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యపై అనుమానం
- అతి కిరాతకంగా భార్యను హత్యా చేసిన భర్త
- మేడ్చల్ జిల్లా మేడిపల్లిలో అమానుష ఘటన



మేడ్చల్ జిల్లా మేడిపల్లి పరిధిలోని బాలాజీ హిల్స్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి గర్భవతిగా ఉన్న భార్యను హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా చేసిన దారుణం వెలుగు చూసింది. గర్భవతిని మరింత జాగ్రత్తగా చూసుకోవాల్సింది పోయి దారుణంగా హత్య చేశాడు భర్త. పొరుగింటి వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడ్ని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన స్వాతి (25), మహేందర్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ దంపతులు నగరంలోని బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మహేందర్ తన భార్య స్వాతిని హత్యచేశాడు. అనంతరం ఆమె మృతదేహాన్ని

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాకపోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# నేడు ఓయూకు రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

భద్రతా చర్యలు ఎక్కడ చూసినా కంచెల మోతగా మారడంతో, రేవంత్ పర్యటనకు ముందే యూనివర్సిటీ రాజకీయ చర్చలకు అడ్డాగా నిలిచింది. ఎలాంటి కంచెలు లేకుండా ఓయూకు రావాలని రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారు. కాగా ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీంలు ఇటీవల ఆహ్వానించారు. సోమవారం నాడు ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 11 గంటలకు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మితమైన రెండు కొత్త హాస్టళ్లను సీఎం ప్రారంభించనున్నారు. 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించే వీటి ప్రారంభంతో ఓయూలో వసతి సౌకర్యాలు మరింత విస్తరించనున్నాయి. అదేవిధంగా, గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే మరో రెండు హాస్టళ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరుగనుంది. ప్రస్తుతం ఓయూలో 25 హాస్టళ్లలో సుమారు 7,223 మంది విద్యార్థులు నివసిస్తున్నారు. కొత్త హాస్టళ్లతో విద్యార్థులకు అదనపు వసతులు లభించనున్నాయి. దీనితో పాటు దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ నిర్మాణానికి కూడా సీఎం భూమిపూజ చేయనున్నారు. విద్యార్థుల కోసం అత్యాధునిక సౌకర్యాలు అందించడమే ఈ ప్రాజెక్టుల ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొన్నారు. ఇక 20 ఏళ్ల తర్వాత ఓయూలో ముఖ్యమంత్రి హోదాలో పర్యటించి, ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి కానున్నారు. ఓయూలోని టాగూర్ ఆడిటోరియంలో 1000 మందికి పైగా ప్రొఫెసర్లు, విద్యార్థుల సమక్షంలో "తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు - ప్రభుత్వ ప్రణాళిక" అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తదితరులు పాల్గొననున్నారు. అదనంగా, "సీఎం రీసెర్చ్ ఫెలోషిప్", విదేశీ విద్యార్థుల పర్యటనలకు ఆర్థిక సహాయ పథకాలను కూడా ప్రారంభించనున్నట్లు వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలిపారు. తెలంగాణ ఏర్పాటయ్యాక ఓయూలో నియామకాలు జరగలేదని విమర్శలు ఉన్నాయి. మొత్తం 1400 టీచింగ్ పోస్టులకుగాను ప్రస్తుతం 100 వరకు ఖాళీగా ఉండగా.. నాన్‌టీచింగ్ విషయానికి వస్తే దాదాపు 2300 వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరోవైపు వర్సిటీ భూమి కబ్జా అవుతుందని, సరిహద్దులు నిర్ణయించి ఓయూ భూములు తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.



# ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుంది

బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి, తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని కేటీఆర్ నిలదీశారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపులలో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు.

హైదరాబాద్ ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్ ను కేసీఆర్ గారు మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్ కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లేశారని అన్నారు. హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చి వేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్ లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్ ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని అడిగారు. శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్ లోకి వెళ్లారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒకరోజు కేసీఆర్ మీద, ఇంకోరోజు తన మీద కేసులంటూ రేవంత్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని ఆయన ప్రశంసించారు.

# రాజ్యాంగాన్ని కాపాడటమే నా బాధ్యత

మొదటిపేజీ తరువాయి..

జరుగుతున్నాయని ప్రతిపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఓ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. "దేశంలో అధికారాన్ని కేంద్రీకరించే ప్రయత్నాలు నానాటికీ పెరుగుతున్నాయి. ఇది రాజ్యాంగ మౌలిక స్వరూపానికి గొడ్డలిపెట్టు లాంటిది. జీఎస్టీ విధానంలో మార్పులు తీసుకురావడం, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా విధానాలు రూపొందించడం వంటి చర్యలు సమాఖ్య వ్యవస్థను తీవ్రంగా బలహీనపరుస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ఇలాగే కొనసాగితే, రాష్ట్రాలు తమ ప్రాముఖ్యతను కోల్పోయి కేవలం మున్సిపాలిటీలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు.దేశమంటే రాష్ట్రాల సమాహారం అనే విషయాన్ని అందరూ గుర్తించాలని జస్టిస్ రెడ్డి నొక్కి చెప్పారు. "భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వంలోనే ఉంది. మన రాజ్యాంగం కూడా రాష్ట్రాల ఐక్యతకే పెద్దపీట వేసింది. ఈ ప్రాథమిక సూత్రాన్ని కాపాడుకున్నప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. సమాఖ్య హక్కుల కోసం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ గట్టిగా పోరాడుతున్నారని ప్రశంసించారు.తన న్యాయవాద వృత్తిని గుర్తుచేసుకుంటూ, "గత 52 ఏళ్లుగా న్యాయమూర్తిగా నేను రాజ్యాంగాన్ని నిలబెట్టాను. ప్రజలు నాకు అవకాశం ఇస్తే, భవిష్యత్తులో కూడా రాజ్యాంగాన్ని కాపాడటానికి, దాని విలువలను పరిరక్షించడానికి కట్టుబడి ఉంటాను. నాపై నమ్మకం ఉంచిన ప్రజలను గానీ, రాజ్యాంగాన్ని గానీ నేను ఎప్పటికీ నిరాశపరచను" అని హామీ ఇచ్చారు. అంతకుముందు, పాలనలో తమిళనాడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. "ఆరోగ్యం, విద్య, సామాజిక-ఆర్థిక అభివృద్ధి వంటి రంగాల్లో తమిళనాడు అద్భుతమైన దార్శనికతతో ముందుకు సాగుతోంది. మానవాభివృద్ధిలో ఈ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉంది," అని పేర్కొన్నారు. తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి స్టాలిన్‌తో పాటు ఇండియా కూటమిలోని ఇతర నేతలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై వారు ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, రాజ్యాంగ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేస్తానని ఆయన పునరుద్ఘాటించారు.

# ఇండియాకు రానున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ

మొదటిపేజీ తరువాయి..

ఆహ్వానించారు."భారత్, ఉక్రెయిన్ మధ్య భవిష్యత్తు వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి ప్రకటనకు సంబంధించి, నన్ను నమ్మండి, మాకు దానికి అవకాశం ఉంది. భారత ప్రధానమంత్రి జెలెన్స్కీని భారతదేశానికి రమ్మని ఆహ్వానించారు. ఇరుపక్షాలు దీనిపై కృషి చేస్తున్నాయి. అధ్యక్షుడు జెలెన్స్కీ కచ్చితంగా భారతదేశంలో ఉంటారని మేం ఆశిస్తున్నాం. ఇది మా ద్వైపాక్షిక సంబంధంలో గొప్ప విజయం అవుతుంది. కచ్చితమైన తేదీపై మేం అంగీకరించడానికి ప్రయత్నిస్తున్నాం" అని ఇండియాలోని ఉక్రెయిన్ రాయబారి వెల్లడించారు. మరోవైపు ఈ ఏడాది చివరి నాటికి రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించనున్నారు. ఈ నెల ప్రారంభంలో రష్యా పర్యటన సందర్భంగా జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ , రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివరి నాటికి భారతదేశాన్ని సందర్శిస్తారని ధృవీకరించిన తర్వాత ఈ జెలెన్స్కీ పర్యటన తెరపైకి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియాపై 50 శాతం సుంకాలు విధించడం వల్ల భారత్ రష్యా, చైనాలకు దగ్గరవుతున్న తరుణంలో పుతిన్ భారత పర్యటన చాలా కీలకంగా మారనుంది. ఈ సమయంలోనే ఆర్ఐసి త్రయం తిరిగి పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి కోసం వాదిస్తూ "ఇది యుద్ధ యుగం కాదు" అని నొక్కి చెప్పారు. ఆయన పుతిన్, జెలెన్స్కీ ఇద్దరితో కూడా టెలిఫోన్ సంభాషణలు జరిపారు. భారతదేశం రెండు దేశాల మధ్య శాంతిని కోరుకుంటుందని వెల్లడించారు. భారత్ కూడా అలాస్కాలో పుతిన్, ట్రంప్ మధ్య జరిగిన శిఖరాగ్ర సమావేశాన్ని స్వాగతించింది , "శాంతి సాధనలో వారి నాయకత్వం చాలా ప్రశంసనీయం" అని పేర్కొంది. "శిఖరాగ్ర సమావేశంలో సాధించిన పురోగతిని భారతదేశం అభినందిస్తుంది. చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే ముందుకు సాగవచ్చు. ఉక్రెయిన్‌లో వివాదానికి త్వరిత ముగింపును ప్రపంచం చూడాలనుకుంటోంది" అని ఆగస్టు 16న విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# గగన్‌యాన్ ప్రాజెక్ట్‌లో మరో ముందడుగు..

మొదటిపేజీ తరువాయి..

దాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసేందుకు ఈ పారాచూట్ వ్యవస్థను ఉపయోగిస్తారు. తాజాగా జరిగిన ఈ పరీక్ష సమయంలో, ఒక మాక్ మాడ్యూల్ ఒక విమానం నుండి విడుదలై, కొత్తగా అభివృద్ధి చేయబడిన పారాచూట్ అసెంబ్లీ మార్గదర్శకత్వంలో సురక్షితంగా దిగి, దాని పనితీరును విజయవంతంగా నిరూపించింది.పారాచూట్ విస్తరణ క్రమం ఎండ్-టు-ఎండ్ పనితీరును అంచనా వేయడం, ఇందులో వెలికితీత, డ్రోగ్ చ్యూట్ యాక్టివేషన్, తరువాత ప్రధాన పారాచూట్ విస్తరణ, ల్యాండింగ్‌కు ముందు సజావుగా వేగాన్ని నిర్ధారించడం వంటి వాటిని తెలుసుకోవడం కోసం ఇస్రో ఈపరీక్షను నిర్వహించినట్టు తెలుస్తోంది. గగన్‌యాన్ కార్యక్రమాని మద్దతుగా ఈ ప్రయోగంలో ఇస్రోతో పాటు దేశంలోని పలు ప్రముఖ రక్షణ, పరిశోధనా సంస్థలైన భారత వైమానిక దళం , డీఆర్‌డీఓ, భారత నౌకాదళం, ఇండియన్ కోస్ట్ గార్డ్ ఈ పరీక్షలో పాల్గొన్నాయి. ఈ సంస్థలన్నీ సమన్వయంతో కలిసి ప్రయోగాన్ని విజయవంతం చేశాయి.

# ఓట్ల చోరీని అడ్డుకుంటాం

### ఓటర్ అధికార్ యాత్రలో రాహుల్ గాంధీ

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పేరిట బిహార్‌లో ఎన్‌డీఏ ప్రభుత్వం పేదల ఓట్ల చోరీకి పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా ఎనిమిదో రోజు పూర్ణియా జిల్లా ఆరాలో ఆర్జేడీ ముఖ్యనేత తేజస్వీ యాదవ్‌తో కలిసి రాహుల్‌గాంధీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సంఘం సహకారంతో మోదీ ప్రభుత్వం ఓట్ల అక్రమాలకు పాల్పడుతోందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బిహార్‌లోని పూర్ణియా జిల్లాలోని అరారియా వీధుల గుండా మోటారు సైకిళ్ నడిపారు. వీరిని చూడటానికి జనం భారీ సంఖ్యలో బారులు తీరారు. ఆగస్టు 17న రాహుల్ గాంధీ ప్రారంభమైన ఓటర్ అధికార్ యాత్ర, 1300 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. ఈ యాత్ర 16 రోజుల పాటు 20 జిల్లాలకు పైగా కొనసాగి, సెప్టెంబర్ 1న పట్నాలో నిర్వహించే భారీ సభతో ముగియనుంది. అయితే ఈ యాత్రలో భాగంగా జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా పేదలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తోందని విమర్శించారు. బిహార్‌లో ఓట్ల చోరీని ప్రతిపక్ష ఇండియా కూటమి అడ్డుకొని తీరుతుందని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ రాజ్యాంగ విరుద్ధమన్న రాహుల్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. దొంగ ఓట్ల విషయాన్ని నేను చెప్పాను, అనురాగ్ ఠాకూర్ కూడా చెప్పారు. నేను చెప్పిన ఐదు నిమిషాల్లోనే అఫిడవిట్ ఇవ్వాలని ఈసీ అడిగింది. కానీ ఇప్పటివరకూ అనురాగ్ ఠాకూర్ నుంచి ఎలాంటి వివరణ కోరలేదు. దీని ద్వారా మీకు ఎన్నికల సంఘం ఎవరి పక్షాన ఉందో స్పష్టంగా అర్థమవుతుంది. ఈసీ నిష్పక్షపాతంగా ఉంటే అనురాగ్ ఠాకూర్ నుంచి అఫిడవిట్ అడిగి ఉండేది. అందుకే అది నిష్పక్షపాతంగా లేదు. బిహార్‌లో ఎస్ఐఆర్ ద్వారా సంస్థాగతంగా ఓట్ల చోరీ జరుగుతోంది. లక్షలాది ఓటర్ల పేర్లు తొలగించారు. విపక్షం అనేక ఫిర్యాదులు చేసింది. కానీ బీజేపీ ఒక్క ఫిర్యాదు కూడా చేయలేదు. ఎందుకంటే వారి మధ్య భాగస్వామ్యం ఉంది. ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషనర్, బీజేపీ మధ్య ఈ భాగస్వామ్యం ఉంది. ఓటర్లను జోడించడం, తొలగించడంపై ఇప్పటివరకు స్పష్టత లేదు. ఎన్నికల కమిషన్ బీజేపీతో ఉంది కాబట్టి ఎన్నికల కమిషనర్‌ను రక్షించడానికి పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేరు. ముఖ్యమంత్రులపై పీఎంఎల్ఏ చట్టాన్ని ప్రయోగిస్తే, బెయిల్ పొందడం కష్టం, కాబట్టి వారు చట్టాన్ని ఎంతగా తారుమారు చేస్తున్నారో మీరు అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ఈ విషయం ప్రజలకు తెలిసింది. ప్రజలు వారిని వదిలిపెట్టరని అన్నారు.

## రోజురోజుకి బలహీన పడుతున్న

# బంధాలు

మొదటిపేజీ తరువాయి..

ముక్కలు ముక్కలుగా నరికాడు. కొన్ని శరీర భాగాలను కవర్లలో పెట్టి బయట పడేయాలని భావించాడు. వీరి గది నుంచి పెద్దగా శబ్దాలు రావడం, ఎవరో అరిచినట్లు అనిపించడంతో పొరుగువారు వెళ్లి చూసి షాకయ్యారు. స్వాతిని హత్య చేసిన మహేందర్ అనంతరం భార్య శరీర భాగాలను కవర్లలో ప్యాక్ చేసి పడేసేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇది గుర్తించిన పొరిగింటివారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడు మహేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. భార్య స్వాతిని హత్య చేసినట్లు నిందితుడు మహేందర్ పోలీసుల ప్రాథమిక విచారణలో అంగీకరించాడు. స్వాతి మృతదేహాన్ని ముక్కలుగా చేసి, తల, కాళ్లు, చేతులను మూసీలో పడేశానని నిందితుడు తెలిపాడు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, ఛాతీ భాగం మాత్రమే లభ్యమైనట్లు సమాచారం. హత్య చేయడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కట్నం సంబంధించి వేధిస్తున్నాడా.. లేక మరో విషయంలో గొడవలు జరుగుతున్నాయా అని విచారణ చేపట్టారు.

# స్వదేశీ పరిజ్ఞాన మిస్సైల్ ప్రయోగం సక్సెస్

మొదటిపేజీ తరువాయి..

తొలి ప్రయోగ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు. ఈ చారిత్రాత్మక విజయంపై డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, భారత సాయుధ దళాలను, పారిశ్రామిక వర్గాలను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. "ఐఏడీడబ్ల్యూఎస్ విజయవంతమైన అభివృద్ధికి కృషి చేసిన డీఆర్‌డీవో, సాయుధ దళాలు, పరిశ్రమలకు నా అభినందనలు. ఈ ప్రత్యేకమైన ప్రయోగ పరీక్ష మన దేశ బహుళస్థాయి గగనతల రక్షణ సామర్థ్యాన్ని రుజువు చేసింది. శత్రువుల వైమానిక దాడుల నుంచి దేశంలోని కీలక ప్రాంతాలకు, ముఖ్యమైన సంస్థలకు ఇది మరింత పటిష్ఠమైన రక్షణ కల్పిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) అనేది ఒకే వ్యవస్థ కాదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బహుళస్థాయి రక్షణ వ్యవస్థ. ఇందులో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (క్యూఆర్‌శామ్), అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (వీషోరాడ్స్) క్షిపణులతో పాటు అధిక శక్తివంతమైన లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ (డీఈడబ్ల్యూ) కూడా ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నీ కలిసి భారత గగనతలానికి ఒక అభేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.



# సినీ పరిశ్రమలో వివాదాలు వద్దు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పలువురు సినీ నిర్మాతలు, దర్శకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సినిమా పరిశ్రమ ప్రాధాన్యత, అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను వివరించారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సినిమా పరిశ్రమలో పని వాతావరణం సానుకూలంగా ఉండాలి. త్వరలోనే సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడతాను. ప్రభుత్వం నుంచి పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుంది. కొత్తగా పరిశ్రమలోకి వచ్చే వారికి నైపుణ్యాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం మంచిదని భావిస్తున్నాను" అని చెప్పారు.అంతేకాకుండా, స్కిల్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమ ఇప్పటికే అంతర్జాతీయ స్థాయికి చేరిందని, తెలంగాణలో ఇది అత్యంత ముఖ్యమైన పరిశ్రమగా నిలిచిందని గుర్తు చేశారు. ఇటీవల కార్మికుల సమ్మె విరమణలో ప్రభుత్వం చొరవ చూపిందని, భవిష్యత్తులో నిర్మాతలు%-%కార్మికుల అంశంలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.సినిమా కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని, నిర్మాతలు, కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఒక సమగ్ర విధానాన్ని రూపొందిస్తే పరిశ్రమకు మేలు జరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. "సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం ఉంది. పరిశ్రమకు కావలసిన అంశాలను సమగ్రంగా లిఖించుకునే కొత్త పుస్తకాన్ని సిద్ధం చేద్దాం. ఎవ్వరైనా వ్యవస్థలను నియంత్రించడానికి ప్రయత్నిస్తే ప్రభుత్వం సహించదు. అందరూ చట్ట పరిధిలోనే పని చేయాలి. హైదరాబాద్‌లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణలు జరుగుతున్నాయని, తెలుగు సినిమాల షూటింగ్ ఎక్కువగా తెలంగాణలోనే జరిగేలా చూడండి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను నిలబెట్టడమే తమ ధ్యేయం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.జూబ్లీ హిల్స్‌లోని నివాసంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని తెలుగు సినిమా ప్రముఖులు కలిశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సినీ నిర్మాతలలో అల్లు అరవింద్, డి. సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డివివి దానయ్య, గోపి, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎస్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము తదితరులు పాల్గొన్నారు. దర్శకులలో త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, కొరటాల శివ, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల ఉన్నారు.



## ఆగస్టు 27న వినాయక చవితి

**- సంబరాలకు సిద్ధమవుతున్న ఊరు వాడ**

**బెల్లంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** సకల విఘ్నాలను తొలగించే వినాయకుడిని పూజించే వినాయక చవితి పండుగకు ఊరు వాడ సిద్ధమవుతున్నాయి. భాద్రపద మాసం శుక్ల పక్షం చవితి తిథి రోజున జరుపుకునే ఈ పండుగ ఈసారి ఆగస్టు 27, బుధవారం నాడు రాబోతోంది. ఈ ఏడాది బుధవారం నాడు చవితి రావడం మరింత విశేషంగా పండితులు చెబుతున్నారు. బుధవారానికి అధిపతి అయిన బుధుడు, వినాయకుడు ఇద్దరూ ఆకుపచ్చ రంగును ఇష్టపడతారని, కాబట్టి ఈ రోజున ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించడం శుభప్రదమని సూచిస్తున్నారు.

**ముహూర్తాలు, పూజా విధానం :** ఈ ఏడాది వినాయక చవితి పూజకు పలు శుభ ముహూర్తాలు ఉన్నట్లు పండితులు తెలిపారు. ఆగస్టు 27న ఉదయం 11:05 గంటల నుండి మధ్యాహ్నం 01:40 గంటల మధ్య మధ్యాహ్న గణేశ పూజ ముహూర్తంగా నిర్ణయించారు. ఈ సమయంలో పూజ చేస్తే మంచి ఫలితాలు కలుగుతాయని భక్తులు నమ్ముతున్నారు. ఇంటింటా గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి, 21 రకాల పత్రాలతో పూజలు నిర్వహించనున్నారు.

**పర్యావరణ హిత గణపతులు :** గత కొన్నేళ్లుగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో, ఈసారి కూడా మట్టి గణపతులకు ప్రాధాన్యత లభించనుంది. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ విభాగాలు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాయి. రంగులు, రసాయనాలు లేని విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా చూడాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు.

**వీధి వీధినా మండపాలు :** పట్టణాలు, నగరాలతో పాటు పల్లెల్లో కూడా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. పది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇప్పటికే పలు వీధుల్లో గణపతి మండపాల నిర్మాణాలు మొదలయ్యాయి. రాత్రిపూట ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడానికి ఆర్గనైజర్లు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**వినాయక చవితి విశిష్టత :** వినాయకుడిని విఘ్ననాయకుడిగా, జ్ఞానానికి అధిపతిగా పూజిస్తారు. ఏ పని మొదలుపెట్టాలన్నా, ముందుగా వినాయకుడిని పూజిస్తే ఆ పనిలో ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తవుతుందని ప్రజల నమ్మకం. ఈ పండుగ కేవలం ఆధ్యాత్మిక వేడుకగానే కాకుండా, కుటుంబాలు, స్నేహితులు అందరూ ఒకచోట చేరి ఆనందంగా జరుపుకునే సామాజిక ఉత్సవంగా కూడా మారింది.

## సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించిన ఏఐటీయూసీ నాయకులు



**మంచిర్యాల, 24, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ మక్ధూమ్ భవన్ లో దేశ రాజకీయంలో వామ పక్ష భావ జాలం పెంపొందించేందుకు కృషి చేసిన మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ జాతీయ సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయం పై ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, పూల గుచ్చం ఉంచి ఘన నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు. సురవరం సుధాకర్ రెడ్డి దేశానికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్‌లు పాల్గొన్నారు.

## హోరాహోరీగా జరిగిన క్రికెట్ మ్యాచ్లో మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ విజయం



**మంచిర్యాల, 24, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్, బెల్లంపల్లి బార్ అసోసియేషన్ మధ్య ఆదివారం జరిగిన హోరాహోరీ క్రికెట్ మ్యాచ్‌లో మొదటగా టాస్ విజేతగా నిలిచి మంచిర్యాల బార్ అసోసియేషన్ బ్యాటింగ్ ఎంచుకొని 15 ఓవర్లలో 7 వికెట్స్ కోల్పోయి 102 పరుగులు చేశారు. ఈ చేదనలో సెకండ్ బ్యాటింగ్ చేసిన బెల్లంపల్లి బార్ అసోసియేషన్ 15 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 100 పరుగులకు పరిమితం అయింది. కాగా, చివరి బంతి వరకు ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్‌లో అన్ని విభాగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ 2 పరుగుల తేడాతో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ పై అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది.

## పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**జన్నారం, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** బడుగు బలహీన వర్గాలకు రాజ్యధికారం కోసం కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయసాధన కోసం కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు.ఆదివారం జన్నారం మండలం లోని కవ్వాల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి లో పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ గ్రామమైన కవ్వాల్‌లో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కవ్వాల్ గ్రామంలోని వాగు నుండి వచ్చే మత్తడి కాలువకు రానున్న వేసవిలో శాశ్వత మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ గౌడ సంఘం అధ్యక్షులు కాసారపు పోచా గౌడ్, ఉపాధ్యక్షులు మేరుగు బాల గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ దుర్గం లక్ష్మినారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్వాందుల సత్యా గౌడ్, తిరుపతి, మాజీ ఎంపీపి మచ్చా శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, శేష్ రావు, గౌడ సంఘ%ళి% నాయకులు పరకాల తిరుపతి గౌడ్, పోడేటి మల్లేష్ గౌడ్, మూల నారాయణ గౌడ్, అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మల్లాచ్చే ఏడాది వరకు చల్లగా చూడలమ్మా, త్వరగా రావలమ్మ సరండిలో గుట్టపై కొలువైన ఎల్లమ్మ తల్లి, భవానీ మాత







- కళల కలయిక కనులారా చూసే భాగ్యము ఈ ఎల్లమ్మ తల్లి,భవానీ మాత జాతర మహోత్సవము
- కొరిణయన్ని కోరికలు తీర్చే మాయమ్మా!
- కష్టాల్లో, నష్టాల్లో గ్రామస్తులకు,భక్తులకు అండగా నిలిచిన మా అమ్మ
- తెలంగాణ రాష్ట్ర భక్త ప్రజలు ఎల్లమ్మ తల్లి, మహారాష్ట్ర భక్త జనులు భవానీ మాత గా పిలిచే అమ్మోరమ్మా
- ఎల్లమ్మ తల్లి,భవానీ మాత జాతర ఉత్సాహ, మహోత్సవం వైభవంగా ఘనంగా
- నందీశ్వరులా పొలాల అమావాస్య పండుగ మరుసటి రోజు ఈ జాతర ప్రతి ఏటా మహోత్సవం
- సరండి గ్రామ శివారులోని ఎత్తైన గుట్టపై ఏండ్లనాటి చరిత్ర పుటల్లో కొలువైన దేవత
- దుకాణ షెడ్డుకు రూ.150 తీసుకున్నారు,కలెక్టర్ జాతర రోడ్డు సౌకర్యాలకు రూ.60వేలు ఇచ్చినట్లు సమాచారం
- భక్తజన సంద్రంతో నిండిపోయిన జాతర ఉత్సాహం
- గట్టెక్కి మొక్కులు చెల్లించుకున్నా..భక్తులు
- గుట్ట ఎక్కలేని భక్తులు గుట్ట కింద భాగాన ఉన్న ఎల్లమ్మ రూపానికి ప్రత్యేక పూజలు మొక్కులు

**ఆసిఫాబాద్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** సరండిలో కొలువైన ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం జోరుగా సాగింది.ప్రతి ఏటా బసవన్నలా పొలాల అమావాస్య అయిన మరుసటి రోజు ఈ జాతర ఘనంగా తల్లి కొలువైన గుట్ట క్రింద ప్రాంగణంలో జరుగుతుంది.కొటొక్క మొక్కులు తీర్చుకునే భక్తులు జాతర ను,తల్లిని దర్శించుకునేందుకు. తరలి వస్తారు.గుట్టెక్కి, గుట్ట ఎక్కలేని భక్తులకు ఎల్లమ్మ తల్లి ఎల్లప్పుడూ దీవెనలు ఇస్తుందని, భక్తులు తెలిపారు. భక్తులకు కష్టముంటే ఆదుకొంటుంది, నష్టముందంటే తోడుంటుంది,వర్షాలు కురావలంటే కురిపిస్తోంది, పానాలు బాగుండాలంటే దీవిస్తుంది. తల్లి కాపాడు అంటే ధైర్యాన్ని నింపుతుంది. కొరిణయన్ని కోరికలు తీర్చే వరాలమ్మా..సరండిలో కొలువైన భవానీ తల్లి, ఎల్లమ్మ,తెలంగాణ భక్తకోటి జనులు సరండి ఎల్లమ్మ తల్లి అని,మహారాష్ట్ర భక్త ప్రజలు భవానీ మాత అని పిలువబడుతున్నా. తల్లి మహత్యం, తల్లి దీవెనలు ప్రజాకోటి భక్తులపై ఎల్లప్పుడూ ఉంటాయని,భక్తులు, ప్రజలు నమ్ముతారు.నందీశ్వరుల పొలాల అమావాస్య పండుగ అయిన మరుసటి రోజు తల్లి కొలువు ధీరిన సరండి గ్రామ శివారులోని దైవాను గుట్టపై వెలసిన తల్లి జాతర మహోత్సవం ప్రతి ఏటా మార్మోగుతుంది. గ్రామ శివారులోని దైవాను గుట్టపై ప్రతిష్టాత్మకంగా కొలువైన తల్లి పురాతన చరిత్ర కాలం నుంచి గ్రామంలో తల్లి కొలువై ఉందని,ఎనకటి పెద్దలు,కాలం చలించిన దేవుని బిడ్డలు చెప్పిన మాటలవి, గ్రామస్తులు చెబుతారు. బసవన్నలా పండుగ ప్రతి ఏటా వచ్చే పొలాల అమావాస్య పండుగ మరుసటి రోజు జరిగే సరండి ఎల్లమ్మ తల్లి,భవానీ మాత జాతర మహోత్సవానికి తండోపతండాలుగా భక్త జనులు రెండు రాష్ట్రాల నుంచి అమ్మ దర్శనానికి పోటెత్తుతారు.

**ఎత్తయిన దైవాను గుట్ట ఎక్కితే జన్మ ధన్యము :** తల్లి కొలువైన దైవాను గుట్ట ఎక్కేందుకు జాతర మహోత్సవానికి వచ్చే భక్త జనులు, పోటాపోటీగా ఆసక్తి కనబరుస్తారు. యువతీయువకులు ఘన సంబరంగా దైవాను గుట్టెక్కి తల్లిని దర్శనం పొంది, మొక్కులు తీర్చుకుంటారు, కోరికలు కోరతారు.గుట్టక్కే టప్పుడు జై భవానీ మాత,కాపాడమ్మా ఎల్లమ్మ తల్లి అంటూ భక్తులు గుట్టెక్కు తారని స్థానిక భక్తులు పేర్కొంటారు.పురాతనమైనదిగా పొలాల అమావాస్య పండుగ మరునాడు జాతర మహోత్సవం జరుగుతున్న. ఎల్లమ్మ తల్లి, భవానీ మాత జాతర మహోత్సవానికి సౌకర్యాలు కల్పించాలడంలో అధికారులు ప్రతి ఏటా ప్రయత్నించిన విఫల మవుతున్నారని, దుకాణాలు పెట్టుకునే వ్యాపారుల్లో, గ్రామస్తుల్లో, స్థానికుల్లో, ప్రజల్లో ఆరోపణలు లేకపోలేదు.కెనాల్ కాలువ నుంచి జాతర స్థలం వరకు వానొస్తే మార్గం బురదామయంగా ఉంటుందని, వాహనాలు, నడవడానికి భక్త ప్రజలకు తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఉంటాయని గ్రామస్తులు, స్థానికులు చెబుతారు. వాహనాలు నేరుగా మార్గం బురదామయంగా ఉండటంతో వ్యాపారులు గ్రామస్తులు సహాయంతో ఎద్దుల బండ్లతో పరికరాలను జాతర స్థలం వరకు రానుపోను బురద మార్గం దాటే రోడ్డు వరకు దింపు తారు.అధికారులు అప్పటి మట్టుకె ఏదో చేశామా అయిందా అన్నట్లుగా మొరం వేసి చేతులు దులుపుకుంటారని, ఆరోపణలు ఉన్నాయి.

**అప్పట్లో నర్సయ్య మాదిగ ఉన్నప్పుడు :** గతంలో గ్రామస్తుడు అయిన కాలం చలించిన నర్సయ్య మాదిగ ఉన్నప్పుడు జాతర స్థలాన్ని అన్ని విధాలుగా శుభ్రపరచడం,చెట్లు కొమ్మలు కొట్టడం, తదితర జాతరకు వచ్చే సౌకర్యాలను చేసి పెట్టడం లాంటివి చేసేవారు..ఇలా చేస్తే వ్యాపారులు ఇష్టాపూర్వకంగా ఇచ్చింది లేకుండా ఆయన తీసుకుని వెళ్లేవారు అన్నారు. జాతరలో వ్యాపారులు కొనసాగే వారు.ఆయన కాలం చలించిన నుంచి అంతా ఆగమాగం కొన్నేళ్ళు ఎవరో నర్సయ్య పేరు చెప్పుకుని,ఆయన అడుగుమన్నారని, జాతరలో వ్యాపారులను, బెదిరింపులకు గురిచేసి డబ్బులు వసూలు చేసి నట్లు ఆరోపణలు వచ్చాయి. ఇలా అయ్యాకా ఇది గ్రామపంచాయతీ అధికారుల చేతుల్లోకి వెళ్ళింది.అప్పటినుంచి అధికారులు మార్గాన్ని, స్థలాన్ని పరిశీలించి, జాతర మహోత్సవానికి వచ్చిపోయే భక్త జనులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఐనప్పటికీ అసౌకర్యానికి గురవుతున్నామని, వాపోయారు. ఈ సమస్య ఎక్కువగా వర్షాలు వచ్చినప్పుడే అవుతుందన్నారు. వర్షాలు ఒక్కరోజు రాకపోతే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, అందరూ భావిస్తారు.

**దైవాను గుట్ట ఎక్కేటప్పుడు భక్తులకు తల్లే శ్రీరామ రక్ష :** సరండి గ్రామ శివారులోని గుట్టపై ఎంతో చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకంగా కొలువుదీరిన ఎల్లమ్మ తల్లి,భవానీ మాత గుట్ట ఎక్కేటప్పుడు తల్లే శ్రీరామ రక్ష అని భక్తుల అపార నమ్మకం,గుట్ట ఎక్కే మార్గ మధ్యంలో చిన్నపాటి మార్గం కేవలం ఒక పాదం తీసి మరో పాదం వేసి పోయేటట్టు గుట్ట మార్గం ఉన్నప్పటికీ పురాతనగా భక్తులకు రక్షణగా తల్లే అండగా ఉండి, దీవించి పంపు తుందని, భక్త జనులు మొక్కుబడిగా చెబుతారు.గుట్టకింద జాతర ప్రాంగణంలో ఎంతో వైభోత్సవంగా ప్రతి ఏటా లాగే ఈ ఏటా ఎల్లమ్మ తల్లి, భవానీ మాత జాతర మహోత్సవం భక్త జన సంద్రంతో జోరుగా కొనసాగింది.ఈ జాతర మహోత్సవం ఎల్లమ్మ తల్లి, భవానీ మాత జాతర పురాతనమైనదని, ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుతుందని, గ్రామస్తులు, స్థానికులు, భక్తులు తెలిపారు. ఈ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి రెండు రాష్ట్రాలు అయిన తెలంగాణ, మహారాష్ట్రల సరిహద్దుల భక్తజనులు మొక్కులు తీర్చుకొనేందుకు,మొక్కులు నెరవేరేందుకు.బారులు తిరుతారు. ఈ ఏడాది కూడా బారులు తీరారు. అతి పెద్ద సంఖ్యలో తండోపతండాలుగా ఎల్లమ్మ తల్లి, భవానీ మాత దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఈ జాతర మహోత్సవానికి ఎలాంటి భక్తజనులకు అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ప్రతి జాతరకు ఏర్పాటు ఉంటుంది.

**పురాతన గతంలో తల్లి దైవాను గుట్ట ఎక్కేటప్పుడు: బాలుడిని కాపాడిన తల్లి :** పురాతన గతంలో తల్లి ఎల్లమ్మ గుట్ట భక్తులు గ్రామానికి చెందిన వారు ఎక్కేటప్పుడు ఒక భక్తుడి బాలుడు తల్లి దైవాను గుట్ట మార్గమధ్యంలో జారి పడిపోగా బాలుడిని తల్లి కాపాడిందని, ఎనకటి పెద్దలు తెలిపారు.గుట్టపై నుంచి బాలుడు తండ్రి చెయి నుంచి జారుకుని..ఎంతో లోతుగా ఉన్న గుట్ట పై నుంచి మధ్యలో చిన్నపాటి కొమ్మకు వేలాడుతూ..ప్రాణాలతో భయపడ్డాడు అన్నారు. ప్రాణాలతో బాలుడు ఉండగా బాలుడిని తల్లి ఎల్లమ్మ రక్షించిందని, పేర్కొన్నారు. ఇలా తల్లి మహత్యం ఎంతో మాధుర్యం అని, ప్రతిష్టాత్మకంగా చరిత్రలో నిలిచిపోయి, ముద్రపడి ఉందన్నారు. జాతరలో వ్యాపారులను గ్రామపంచాయతీ అధికారులు దుకాణా షెడ్డుకు రూ.150 తీసుకున్నట్లు వ్యాపారులు తెలిపారు. వర్షం లేనందున రోడ్డు సౌకర్యం కూసింత ఈ ఏడాది బాగానే ఉందని పేర్కొన్నారు. గిరాకీ అయిన తర్వాత రూ.150 అడిగితే బాగుండేదని, ముందే అడగడంతో ఇబ్బందులు పడ్డామని వ్యాపారులు ఆరోపించారు. దుకాణ షెడ్డుకు రూ.150 తీసుకున్నారని,కలెక్టర్ జాతర రోడ్డు సౌకర్యాలకు రూ.60వేలు ఇచ్చినట్లు సమాచారం.

జాతరలో వచ్చే భక్త జనులకు పంచాయతీ అధికారులు నీటి సౌకర్యం కల్పించారని,స్థానికులు తెలిపారు.

ఆకతాయిలను పోలీసులు అదుపులోకి తీసుకుని, కౌన్సెలింగ్ ఇచ్చారు. మరో సంచికలో సరండిలో కొలువు ధీరిన ఎల్లమ్మ తల్లి, భవానీ మాత జాతర ప్రత్యేక కథనం మీ ప్రజాజ్యోతిలో.

# సదాస్మరణీయులు పుస్తక పరిచయం



**మంచిర్యాల, 24,ఆగస్టు (ప్రజాజ్యోతి) :** జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆగస్టు మాస రెండవ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. మంచిర్యాల శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఓవర్ బ్రిడ్జి నందు సంస్థ అధ్యక్షుడు దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మొదట కవి సమ్మేళనం తర్వాత పుస్తక పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీనియర్ అభియంత సాధుల నందమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ పుస్తకాన్ని అధ్యాపకులు నోముల చంద్రశేఖర్ రచయిత్రి చిత్రించిన సంఘ సేవకులను, కవులను వారు చేసినటువంటి త్యాగనిరతిని కొనియాడాయిని రీతిని ఎంతో అద్భుతంగా సమీక్షించారు. స్వాతంత్ర ఉద్యమంలో అశువులు బాసిన ఎంతో మంది మాన ప్రాణాలను అర్పించిన వీరులను సుభాష్ చంద్రబోస్, గాంధీ వల్లభాయి పటేల్, దాశరథి, కాళోజీ మనసా వాచా కర్మణా ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినటువంటి మహనీయుల జీవిత విశేషాలను కవయిత్రి రచనా శైలిని ప్రస్తుతించారు. ఇది ఎంతో చక్కటి అద్భుత కావ్యమని రచయిత్రి శ్రీమతి సుబ్బాయమ్మ ఎంతో ఓర్పుతో మన దేశ స్వాతంత్ర్యం కోసం నిస్వార్థ నాయకులను వారి సేవాలను కొనియాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాల చదవడం ద్వారా సేవా గుణం అలవరుచు కోవాలని భావి భారత పౌరులు గా ఎదగాలంటే ఈ సదాస్మరణీయ పుస్తకమని ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. గతంలో వీరు ఆరు పుస్తకాలు రచించారని, వాటిలో మహిళా జాగృతి, పర్వచంద్రక, మహాభారత కథలు, పుణ్య భూమి, ఏడవ పుస్తకమైన సదాస్మరణీయము పుస్తకాన్ని పరిచయం చేసారు. ఈ కార్యక్రమంలో అల్లాడి శ్రీనివాస్, ఘనపురం సంతోష్,బ్రహ్మయ్య, అడ్డగూరి శ్రీ లక్ష్మీ, కిషన్ రావు,బెల్లాల సుగుణార్, శ్రీనాథ్ గౌడ్, సుదాంశ్, పద్మజ, సుజాత, ప్రమీల, వెంకట్రాయశర్మ, కవితా గానం చేశారు.


# పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి





**జన్నారం, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** బడుగు బలహీన వర్గాలకు రాజ్యధికారం కోసం కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయసాధన కోసం కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. ఆదివారం జన్నారం మండలం లోని కవ్వాల్ గ్రామం లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి లో పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ గ్రామమైన కవ్వాల్ లో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కవ్వాల్ గ్రామంలోని వాగు నుండి వచ్చే మత్తడి కాలువకు రానున్న వేసవిలో శాశ్వత మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ గౌడ సంఘం అధ్యక్షులు కాసారపు పోచా గౌడ్, ఉపాధ్యక్షులు మేరుగు బాల గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ దుర్గం లక్ష్మినారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్వాందుల సత్యా గౌడ్, తిరుపతి, మాజీ ఎంపీపి మచ్చా శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, శేష్ రావు, గౌడ సంఘం నాయకులు పరకాల తిరుపతి గౌడ్, పోడేటి మల్లేష్ గౌడ్, మూల నారాయణ గౌడ్, అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## ఆలయా నిర్మాణానికి గ్రామస్తుల భారీగా విరాళాలు



**ఖానాపూర్ ఆగస్టు 24(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముక్తినాథ వైద్యనాథేశ్వరాలయానికి గ్రామస్తులు భారీగా విరాళాలకు ముందుకు వచ్చారు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సమాచారం ప్రకారం గ్రామస్తులు ముస్కేరి మహేందర్ 55,వెల 116 రూపాయలు, కాలేరి శ్రీనివాస్ 50,వెల 116 తుదిగేని రాజలింగం 51వెల 116 మంగళారపు రాజమల్లు 50వెల,116 ఎడ్ల రాజేశ్వర్ 50,వెల 116 కొప్పుల సత్తన్న 50వెల,116, అమంద సత్తెన్న 50వెల 116 రూపాయల విరాళాలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు ఆలయ అభివృద్ధి కమిటీ ఈ మేరకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు

## సుర్జాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం ఉచిత మందులు




**ఖానాపూర్ రూరల్ ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు గ్రామంలో సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ వ్యాధులతో గత కొన్ని రోజులుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇవిషయాన్ని గ్రహించి గ్రామబి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ని సంప్రదించగా ఆయన నిర్మల్ కు చెందిన ప్రముఖ వైద్యులతో మాట్లాడి రమేష్ రెడ్డి డాక్టర్ హాస్పిటల్స్ సిబ్బందిని పంపి ఉచిత పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేశారు డాక్టర్ వేణుగోపాలకృష్ణ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ నాగరాజ్ ఆర్తో సిబ్బంది పాల్గొన్నారు ఉచిత వైద్య శిబిరానికి టిఆర్ఎస్ నాయకులు బూసి నరేందర్ అనుపహరీష్ బక్క శెట్టి అశోక్ రెండ రాజేందర్ జంగిలి రాజేందర్ మంగళారపు రాజేందర్ జంగిలి రాజేందర్ బొమ్మెన రాకేష్ తదితరులు ప్రజలకు సహకరించారు

## మైనార్టీ రెసిడెన్షియల్ ఆర్ఎల్‌సిగా ఎండి సలీముద్దీన్‌కు పదోన్నతి




**ఖానాపూర్ ఆగస్టు 24(ప్రజాజ్యోతి) :** తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ హై స్కూల్ జూనియర్ కాలేజ్ బాలుర నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో పనిచేస్తున్న అధ్యాపకులు ఎండి సలీముద్దీన్‌కు నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించిన ఆర్ఎల్‌సిగా పదోన్నతి లభించింది ఖానాపూర్ లో లెక్చరర్ గా పనిచేస్తున్న సలీం స్థానంలో సయ్యద్ అమిద్ ను జేఎల్గా ఖానాపూర్ ఉర్దూ రెసిడెన్షియల్ లో నియమించారు కొంతకాలంగా సమర్థవంతంగా విద్యార్థులకు విద్యను అభ్యసింప చేసిన సలీంఉద్దీన్ కు పదోన్నతి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

## టి డబ్ల్యూ జెఎఫ్ జిల్లా జెయింట్ సెక్రెటరీగా బుర్ర రాజేశ్వర్



**కడెం, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం (టిడబ్ల్యు జెఎఫ్) నిర్మల్ జిల్లా జెయింట్ సెక్రెటరీగా బుర్ర రాజేశ్వర్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. నిర్మల్ పట్టణంలోని టిఎన్జీవో భవనంలో ఆదివారం జరిగిన టిడబ్ల్యూ జెఎఫ్ జిల్లా ఎన్నికలు రాష్ట్ర అధ్యక్ష లు మామిడి సోమయ్య, జనర ల్ సెక్రెటరీ తన్నీరు శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎనికల్లో వివిధ పత్రికలకు సంబంధించిన పాత్రికేయులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కడెం మండలం మాసాయిపేట గ్రామ నికి చెందిన సూర్య పాత్రికేయుడు బుర్ర రాజేశ్వర్‌ను టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర, జిల్లా నా యకులకు కృతజ్ఞతలు తెలిపా రు. అనంతరం ఆయన మా ట్లాడుతూ జర్నలిస్టుల సమస్య లపై పోరాడుతామన్నారు. ఇందులో సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, శ్రీనివాస్, ప్రసాద్, శేషగిరి, రాజేశ్వర్, అమంద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడి నూతన ఎస్సై మహేందర్ మర్యాదపూర్వకంగా కలిసి దొడ్డిగూడ యువకులు




**వాంకిడి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** వాంకిడి నూతన ఎస్సై దుర్గం మహేందర్ ను వాంకిడి మండలం దొడ్డిగూడ ఆదివారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి సన్మానంచేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూమండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాను అని విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుంరం లేతు, కుంరం మారుతీ.ఆత్రం తుకారాం, కుంరం పొగ్గు, వాడై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పడమటి అంజన్న కోనేరుకు పూర్వ వైభవం తీసుకొస్తాం

## – శ్రీ పడమటి ఆంజనేయస్వామి కోనేరు పునరుద్ధరణ పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శ్రీకారం







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** అతి పురాతనమైన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి శిథిలావస్థకు చేరిన కోనేరును శుద్ధీకరణ చేసి రాబోయే ఈ పడమటి ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు లోపే భక్తులకు కోనేరును వాడుకలోకి తీసుకువస్తామని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని అతి పురాతనమైన జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయానికి చెందిన కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కోనేరు శిథిలావస్థకు చేరడంతో ఈ ప్రాంతంలో ఎంతో చరిత్ర కలిగిన శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి కోనేరుకు పూర్వ వైభవం తీసుకురావాలన్న తన తో పాటు ఈ ప్రాంత ప్రజల భక్తుల కోరిక మేరకు కోనేరును పునరుద్ధరణ చేసి వాడుకలోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఆదివారం ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి,రాఘవేంద్ర చారి కోనేరు పునరుద్ధరణ పనుల ప్రారంభం కు మంత్రి వాకిటి శ్రీహరి పూజలు నిర్వహించారు. అయితే ప్రతి సంవత్సరం శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులు సంప్రో క్షణకు నీటి కోసం పక్కనే కోనేరు ఉన్న ఇబ్బంది పడుతున్నారని మంత్రి అన్నారు. ఏళ్ల నాటి చరిత్ర గల కోనేరును శుద్ధికరణ చేసి పూర్వము స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు కోనేటిలో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకునే విధంగానే అదే పూర్వ వైభవం తేవాలనే ఉద్దేశంతో ప్రముఖ ఆర్కిటిక్ కల్పన సూచన మేరకు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇట్టి కోనేరు పనులను త్వరగా పూర్తిచేసి అన్ని రంగులతో కోనేరును సిద్ధం చేసి వచ్చే శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల వరకు కోనేరుకు పూర్వ వైభవం తీసుకువచ్చి జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులు ఈ కోనేటిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకునే విధంగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. హిందూ ధార్మిక పురాతనమైన దేవాలయ కోనేరులలో ఆధ్యాత్మికం అప్పటి ఇంజనీర్ల పనితనం మన పురాతన గ్రంథాలు చెప్తాయని వాటిని అధ్యయనం చేసి తెలంగాణలో దాదాపు 100 కోనేరులను పునరు ద్ధరణ చేసిన ఆర్కిటెక్టర్ కల్పన సేవ సహకారంతో మక్తల్ పడమటి ఆంజనేయస్వామి కోనేరు పునరుద్ధ రణకు టెక్నికల్ సలహ పనికొస్తుందన్నారు, కోనేటి పునర్ నిర్మాణానికి పట్టణంలోని ప్రజలు తమ వంతుగా శ్రమదానం చేయలని ఆర్థిక వనరులని తను చూసుకుంటానన్నారు. పడమటి అంజన్న అందరికీ సంబంధించిన దేవుడని కోనేరు పడమటి ఆంజనేయ స్వామికి చెందిందే తప్ప ఎవరి ఆస్తి కాదని పరోక్షంగా ఆయన అన్నారు. అదేవిధంగా మాగనూరు మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి చెందిన కోనేరు కూడా పూర్వ వైభవం తెచ్చి భక్తులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి వంశ పారంపర్య ధర్మకర్త ప్రాణేచారి, ఈవో శ్యామ్ సుందర చారి,మున్సిపల్ ఇంజనీర్ నాగశివ,బి.రవికుమార్,కట్ట సురేష్, వేంకటేశ్, గణేష్ కుమార్ ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి సీతక్క

## – నూతన అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ రంగానికి పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఆదివారం. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మొల్కమామిడి, గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నట్టువంటి అంగన్వాడీ, మాధవన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ , భవనానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు వెళు _న్నారని మంత్రి వివరించారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఈరోజు మండలం లోని మొల్కమామిడి గ్రామంలో అంగన్వాడీ భవనానికి రూ.12 లక్షలు, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుల మంజూరు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించామని, గత దశాబ్దంగా ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులను సీఎం రేవంత్ రెడ్డి అందజేస్తున్నారని, రేషన్ కార్డులపై సన్నబియ్యం అందజేయడం ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందుతున్నదని పేర్కొన్నారు. అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నూతన లబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. రేషన్ కార్డు మంజూరైన వారందరికీ వెంటనే ఇతర ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాను. ప్రజాసంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం కాంగ్రెస్ నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

### వినాయక చవితి సందర్భంగా

# భద్రతా చర్యలపై టెలికాన్ఫరెన్స్‌లో సూచనలు

## – జిల్లా ఎస్పీ డి జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజాజ్యోతి) ఆగస్టు 24:** వినాయక చవితి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం నాడు జిల్లా ఎస్పీ డి. జానకి టెలికాన్ఫరెన్స్ లో పోలీస్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలపై జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

**ప్రధాన సూచనలు.**

1.మండపాల ఏర్పాటు వివాదాస్పద ప్రదేశాలలో రహదారులకు అడ్డుగా లేదా వాహన రాకపోకలకు అడ్డంకి కలిగే ప్రదేశాలలో మండపాలు ఏర్పాటు చేయరాదు. 2.అత్యవసర సేవలకు ప్రాధాన్యం.అంబులెన్స్. అగ్నిమాపక వాహనాలు అత్యవసర సేవలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలి. 3.ప్రజా రవాణా సౌలభ్యం. పాఠశాలలు ఆసుపత్రులు ప్రజా రవాణా మార్గాల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. 4.మండప నిర్వాహకులకు సూచనలు.శబ్ద కాలుష్యం పవర్ కనెక్షన్లు భద్రతా ఏర్పాట్లపై మండప నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 5. పోలీస్ అధికారులు సిబ్బంది. వినాయక మండపాల వద్ద ప్రత్యేక పహారా సీసీ కెమెరాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, అలాగే స్థానిక ప్రజల సహకారాన్ని పొందాలని సూచించారు. 6.ప్రజలకు అవగాహన:ఉత్సవాల సమయంలో శాంతి సామరస్య వాతావరణం కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఉత్సవాలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి కానీ భద్రతా పరమైన అంశాలను విస్మరించకూడదు. పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుంది ప్రజలు కూడా సహకరిస్తే ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తావుండదని ఆమె తెలిపారు.

# ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు బీసీ శ్రేణులు తరలిరావాలి



**నాగర్ కర్నూల్:24 ఆగస్ట్ ప్రజా జ్యోతి** దళపతి ఆర్.కృష్ణయ్య చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకోసం నేడు(సోమవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే సత్యాగ్రహ దీక్షకు బీసీలు భారీ సంఖ్యలో తరలి రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ పిలుపునిచ్చారు.బీసీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలో కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే కేటాయించాలన్నారు. చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 25 తారీకున హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర సత్యాగారగ్రాహ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోయే బీసీ నాయకులు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమానికి తరలివచ్చి బీసీ వాదాన్ని బలపలపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా నాయకులు పబ్బతి శ్రీనివాసులు, నేష లక్ష్మయ్య, సుధాకర్ గౌడ్, సదుర్ల తిరుపతయ్య, నిరంజన్ యాదవ్, శ్రీపురం శీను, గొడుగు రాజు, శంకర్, కాళ్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక




**నాగర్ కర్నూల్ ఆగస్ట్ 24 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ పదవీకాలం ముగియడంతో ఆదివారం తిరిగి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలికులుగా తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు హనీఫ్,ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ పరిశీలకులుగా చిన్న వీరయ్య,నాగర్ కర్నూల్ జిల్లా డి. వై. ఎస్. ఓ నుండి అమర్ పరిశీలకులుగా హాజరయ్యారు. రిటర్నింగ్ అధికారి పోచప్ప ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. జిల్లా అధ్యక్ష,ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారిగా, నామినేషన్లు రావడంతో వీరికి పోటీగా ఎవరు నామినేషన్ వేయకపోవడంతో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి పోచప్ప ప్రకటించారు.జిల్లా నూతన అధ్యక్షులుగా వంకేశ్వరం నిరంజన్, ఉపాధ్యక్షుడిగా ఊరుకొండ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పశుల వెంకటేష్,సహాయ కార్యదర్శిగా వీరప్ప, కోశాధికారిగా పోతుల సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులను ఎన్నుకున్నారని తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ పరిశీలకులు హనీఫ్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికలకు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు,నాగర్ కర్నూల్ డివిజన్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదగిరిరావు, నాగర్ కర్నూల్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఇంచార్జ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ సామ రమేష్,ఎమ్. రవికుమార్ పి.ఈ.టి సత్యనారాయణ,స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ బి.రాజన్ గౌడ్, పిఈటి కృష్ణ,మాజీ కౌన్సిలర్ ఆలూరి నరేందర్, ఆనంద్, క్రీడాకారులు శ్రీశైలం, గణేష్ లు పాల్గొన్నారు.

# పత్తి పంటలను పరిశీలించిన సిపిఎమ్ నాయకులు



**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 24 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలో ని కారువంగ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పత్తి పంటలను,రైతుల కుటుంబాలను ఆదివారం సిపిఎమ్ నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంట వేసిన పొలాలను అధికారులు పరిశీలించి పత్తి రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యవర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాస్, మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్, మండల నాయకులు కాశన్న,రైతులు కృష్ణయ్య, శంకర్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి



**కల్వకుర్తి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు అధ్యక్షతన దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు. 2025- 26 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి, 2026-27 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కల్మిచర్ల గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలతోపాటు, వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివాలయం శ్రీనివాస్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బిచాని బాలకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగనాయక స్వామి రథోత్సవం





**దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటయ్య పల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున రంగనాయక స్వామి రథోత్సవ కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది. స్వామి వారి విగ్రహాన్ని రథంపై కూర్చోబెట్టి అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమం చేశారు. తదుపరి స్వామివారి రథోత్స వాని పుర వీధిలో ఉన్న గూండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తుల సందడితో ఆలయం కిట కిటలాడింది.

### ఎమ్మెల్యే తండ్రికి

# నివాళులు అర్పించిన మంత్రి



**దేవరకద్ర ఆగస్టు 24 ప్రజాజ్యోతి** నియోజకవర్గ పరిధిలో చిన్న చింతకుంట మండల పరిధిలోని దమగ్న పురం గ్రామంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పాలమూరు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, పాల్గొని నివాళు లర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవాజ్ నూతన కమిటీ ఎన్నిక




**పెబ్బేర్ ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ కేంద్రంలోని ఆవాజ్ మండల నూతన కమిటీని ఆదివారం అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి,జబ్బార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునికిగా అబ్దుల్ ఉసేన్, ఉపాధ్యక్షులుగా నిజాం, అర్బాబ్, ప్రధాన కార్యదర్శిగా మెయిన్, సహాయ కార్యదర్శులుగా షకీల్, ఉసేన్ బాషా, కోశాధికారిగా నసీరొద్దీన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ...అవాజ్ కమి ఈ కార్యక్రమంలో అతీక్ ఉల్ రహేమాన్, ఎండి ఖాజా, రహమతుల్లా, అప్సర్, ఉమర్, ఇబ్రహీం, మైనుద్దీన్, మజీద్, అఫ్రోజ్, నాజియా కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 10 వ తరగతి 1998-99 బ్యాచ్
- 26 సంవత్సరాల తరువాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది

**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 24:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఉత్సాహంగా గెట్ టుగెదర్ ప్రోగ్రాం10 వ తరగతి 1998 -99 బ్యాచ్ గెట్ టుగెదర్ ప్రోగ్రాంలో పూర్వ విద్యార్థులఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలోని పూర్వపు గురువులను సన్మానించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ,26 సంవత్సరాల తరువాత ఈవిధంగా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకొని ఆనందించడం జరిగింది.

### బొందలపల్లి హనుమాన్ దేవాలయంలో

# సెన్సార్ విద్యుత్ దీపాల ఏర్పాటు



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 24 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని బొందలపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కొన్నేళ్లుగా రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాలులేక చీకటి అమలుకోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు.గ్రామానికి చెందిన బండారు ఆనంద్ తన సొంత ఖర్చులతో దేవాలయం ఆవరణలో సెన్సార్లతో కూడిన 4 ఫ్లడ్ లైట్ల ను బహూకరించి ఏర్పాటుచేశారు.దీంతో గుడిలో చాలాఏళ్ల తర్వాత లైట్లు ఏర్పాటు చేయటం పట్ల గ్రామ ప్రజలు హర్షంవ్యక్తం చేశారు.ఇట్టి మంచి కార్యక్రమం చేపట్టిన దాత బండారు ఆనంద్ ను గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి,బాలనాగయ్య,లోకేష్, తిరుపతి రెడ్డి,మల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## రైతులంటే అంత చులకనా?

- ప్రభుత్వం అన్నదాతకు ఎరువులు అందించాలి
- టీఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్



ఎల్కతుర్తి ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) : బజారుకు వచ్చే వాళ్లు అందరూ పొలంలో ఉండే వాళ్లు కాదని, రైతుల పట్ల చులకనగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడటం సబబు కాదని ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) హనుమకొండ, కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగె భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..రైతుల కోసం పని చేసే ప్రభుత్వం తమదని గొప్పలు చెప్పి.. ఇప్పుడు రైతుల పట్ల కాంగ్రెస్ సర్కారు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని వెల్లడించారు. యూరియా కోసం రైతులు క్షేత్రస్థాయిలో పడుతున్న అగచాట్లను చూసి కూడా.. సంబంధిత శాఖ మంత్రి బాధ్యతారహితంగా మాట్లాడారని తెలిపారు. రైతుల విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని, రైతుల పక్షాన తెలంగాణ రైతు రక్షణ సమితి పోరాడుతుందని స్పష్టం చేశారు. అన్నదాతకు అందించాల్సిన ఎరువులపైన మంత్రులు, ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. రైతులను చులకనగా మాట్లాడి.. విమర్శిస్తే.. ప్రభుత్వంపైన ,పార్టీపైన రైతుల విశ్వాసం తగ్గుతున్నదని రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదనే సంగతి గుర్తెరగాలని హెచ్చరించారు.

## విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలి

- సంఘం అధ్యక్షుడు ఆకారపు హరీష్



హసన్ పర్తి, ఆగస్టు–24(ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్–2025 విజయవంతంగా ముగిసింది. ఆగస్టు 23, 24 తేదీల్లో కిట్స్ వరంగల్ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలను జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ముఖ్యోద్దేశమని సంఘం అధ్యక్షుడు ఆకారపు హరీష్ తెలిపారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రేట్ స్పోర్ట్స్ వనరుల నిపుణుడు రమేశ్ మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ ఆడాలంటే క్రీడాస్ఫూర్తితో పాటు దృశ్య నైపుణ్యాలు తప్పనిసరి అన్నారు. గెలుపు–ఓటములు సహజమని, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం పెరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించామని, విజేతలకు బహుమతులు అందజేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా కిట్స్ పరిపాలనాధికారి ప్రొఫెసర్ పింగిలి రమేశ్‌రెడ్డి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఎం. మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ జై సింగ్ అజ్మీరా, కె. సునీల్‌కుమార్, సభ్యులు రవికుమార్, కె. వెంకటస్వామి, మహేష్, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, పి.ఆర్.ఓ డాక్టర్ డి. ప్రభాకరరావు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి) : ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయపు పూర్వప్రశాసకురాలు, ఆధ్యాత్మిక మార్గదర్శకురాలు ప్రకాశ్ మనీ దాదీజీ 18వ పుణ్య స్మృతి దినోత్సవం సందర్భంగా, శివనగర్ విశ్వ శాంతి భవన్ ప్రాంగణంలో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, స్థానిక కార్పొరేటర్ కుమారస్వామి, రోటరీ క్లబ్ అధ్యక్షులు గణేష్, కార్యదర్శి పొన్న హరినాథ్ ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికేట్లు అందజేసి, వారి సేవాభావాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రక్తదానం మహాదానం దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రెండు రోజులలో సుమారు లక్ష యూనిట్ల రక్తం సేకరణ జరుగుతుండగా, నేటి వరకు 60 వేల యూనిట్లు సేకరించబడ్డాయి. సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతో ఇలాంటి శిబిరాలు నిర్వహించగలిగితే, రాష్ట్రంలో తలసేమియా బాధితులు, అత్యవసర రక్తం అవసరమైన రోగులు ఎంతో ప్రయోజనం పొందుతారు. మానవతా విలువలకు ప్రతీకగా రక్తదానం కొనసాగాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి ఫౌండేషన్ వరంగల్ సబ్‌జోన్ ఇన్‌చార్జ్ సవిత, విమల, శ్రీదేవి, సుధాకర్, కల్పన, వైష్ణవి, రాణి, సరిత, కల్ప నాగరాజు, శశిధర్, శంకర్లింగంతో పాటు అనేక మంది బ్రహ్మకుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన గులాబీ జెండాను ఎగరవేయాలి

- చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి



పరకాల, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి) : పరకాల మండలంలోని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారి ఆదేశానుసారం వెంకటాపురం, హైబోతుపల్లె, లక్ష్మీపురం గ్రామాలలో బిఆర్ఎస్ కార్యకర్తల పరకాల మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాలు ఉద్దేశించి పరకాల మండల పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఒక సైనికుడి పనిచేయాలని అన్నారు. గ్రామాలలో ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మరియు రైతులకు యూరియా బస్తాలు సరిపడా అందించకపోవడం, వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరంగా చెప్పాలని సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ గ్రామాన గులాబీ జెండాను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి, గుర్రపెల్లి ప్రకాష్ రావు, మాజీ జడ్పీటీసీ చిలువేరు మొగిలి, బండి బోయిని నాగయ్య, గంట సమిరెడ్డి, ఊబాలాలపెల్లి అశోక్, కోరే రమేష్, శతరాసి సతీశ్ కుమార్, ఎరుకొండ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లక్కపేటలో ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి








పరకాల, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి) : వైద్య వృత్తిలో ఉన్నవారు తమ గ్రామాలను దత్తత తీసుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల మండలం మల్లక్కపేటలో ఐఎంఎ సౌజన్యంతో దొమ్మటి ప్రసన్నకుమార్ రాజేశ్వరి దంపతులు సొంత గ్రామానికి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పరచడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యేతో కలిసి దొమ్మటి సాంబయ్య కుటుంబ సభ్యులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం దొమ్మటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా వైద్యం అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశాలుగా మారాయన్నారు. మేధావులైన విద్యావంతులు, వైద్యులు తమ గ్రామాలను దత్తత తీసుకొని సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. తమ సొంత గ్రామానికి వైద్య సేవలు అందించాలని సంకల్పంతో దొమ్మటి ప్రసన్న కుమార్ రాజేశ్వరి దంపతులు తమ వైద్య స్నేహితులతో కలిసి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పరచడం అభినందనీయమన్నారు. వారు మల్లక్కపేట గ్రామానికి మరిన్ని సేవలందించాలని సూచించారు. అనంతరం జరిగిన మెడికల్ క్యాంపులో వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సాగిన ఈ వైద్య శిబిరంలో మధుమేహం,బిపి ,కంటి పరీక్షలు,గుండె పరిక్షలు నిర్వహించడం జరిగింది.అవసరమున్న వారికి గుండె పరీక్షలకు ఈసీజీ చేయడం జరిగింది.ప్రతి ఒక్కరికి అవసరం మేరకు ఉచితంగా మందులను అందించారు. ఈ శిబిరాన్ని ఐఎంఏ వరంగల్ అధ్యక్షులు డాక్టర్ కే నాగార్జున, ప్రధాన కార్యదర్శి అజిత్ మహమ్మద్, ఉపాధ్యక్షులు, డాక్టర్ వి నరేష్ కుమార్, యూరాలజిస్ట్ డాక్టర్ గీతాంజలి నరేష్, ఆర్థోపెడిషియన్ డాక్టర్ జి విజయ్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సీతారామరాజు, కార్డియాలజిస్టు శ్రావణ్ కుమార్, పల్లె దావకాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ మాధవి, ఆశ వర్కర్, ఏఎన్ఎంలు, జీఎన్ఎంలు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాడి కల్పన ప్రతాప్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మెన్ బొజ్జం రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్,పరకాల సిఐ క్రాంతి కుమార్,ఎస్ఐ రమేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టితో చేసిన ప్రతిమలను పూజిద్దాం..







హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి) : ఏవి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "మట్టి ప్రతిమలను పూజిద్దాం. పర్యావరణహిత ప్రేమికులనవుదాం" అనే పర్యావరణ పరిరక్షణ ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వినాయకుడు అంటేనే ప్రకృతి కావున మట్టి వినాయకుల, రసాయన రహిత రంగులను వాడి తద్వారా జల కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏవీవి కళాశాల ఎన్ఎస్–ఎస్ గత 20 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ప్రజలలో మార్పు వస్తుందని మట్టి వినాయకుల తయారీ చాలా పెరుగుతుందని ఇది ప్రస్తుతం 25% ఉన్నదని రానున్న రోజుల్లో 40% కావాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారుచేసి ర్యాలీ నిర్వహించడం జరిగినది. దీని ముఖ్య ఉద్దేశం" పిఓపి వద్దు మట్టి వినాయకులే ముద్దు "నినాదంతో పిఓపి మరియు భూమిలో కాలువని వ్యర్థాన్ని రసాయన రంగులను చెరువులు సరస్సులలో కలువకుండా చూద్దాం మట్టి వినాయకుల వల్ల కలుగు లాభాలను ప్రజలకు తెలియజేస్తూ గణేష్ పూజలో వాడే ఇరవై ఒక్క రకాల పత్రిలు వాటి ఔషధ గుణములతో సర్వ రోగాలు పోతాయని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం అనంతరం శ్రీనివాసరావు తయారుచేసిన ఔషధ మొక్కల విలువలకు సంబంధించిన గోడిపత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రిటైర్ అధ్యాపకుడు సర్వేశం, సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రబ్బాని, దేవి శ్రీప్రసాద్, సాకేత్, చిరంజీవి, దస్తగిరి, క్రాంతి, భరత్, శివశంకర్ నమ్రత, చందన ,ప్రవళిక, మన్విత, సుహన, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ డివిజన్‌లో పర్యటించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల



హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 24, (ప్రజాజ్యోతి) : హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఎర్రగడ్డ డివిజన్‌లోని వివిధ కాలనీలను డివిజన్ నాయకులతో కలిసి ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జిలైన తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, తాహెర్ బిన్ హమ్దాన్ పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎర్రగడ్డ, ప్రేమ్ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, బి. శంకర్ లాల్ నగర్, కళ్యాణ్ నగర్ వెంచర్–3 తదితర ప్రాంతాలను, ప్రతి వార్డును పరిశీలించి ప్రజలతో వారి సమస్యల గురించి ప్రత్యక్షంగా తెలుసుకొని, గుర్తించిన సమ స్యలను వెంటనే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి తక్షణ చర్యలు తీసుకునేలా చేశారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రముఖ నాయకులతో సమావేశమై, డివిజన్ అభివృద్ధికి అవ సరమైన సదుపాయాలు, ప్రజల ప్రధాన సమస్యలపై చర్చించారు.

# తిరుమలాయపల్లిలో పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ ఇంట్లో యూరియా బస్తాలు అక్రమ నిల్వ

- యూరియా బస్తాల కోసం ఆందోళన చేసిన రైతులు
- ఎలాంటి బిల్లులు లేకుండా 26 బస్తాల ఇంట్లో అక్రమ నిలువ చేసిన డైరెక్టర్ దొంతర బోయిన యాదగిరి
- రైతుల ఆందోళనతో పది బస్తాలను సొసైటీకి తరలించిన డైరెక్టర్
- రైతుల సమక్షంలో పంచనామా చేసి 6 ఏ కేసు నమోదు చేసిన ఏవో వీరభద్రం

రాయపర్తి ఆగస్టు 24 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని తిరుమలయ్య పెల్లి గ్రామంలో ఆదివారం పిఎసిఎస్ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 26 యూరియా బస్తాలు పంచకుండా నిల్వ చేసుకున్నడ నే ఆరోపణ మేరకు పీ ఏ సిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి, సీఈవో సోమిరెడ్డి ఏఈఓ కావ్య, ఏవో వీరభద్రం పంపిణీ సెంటర్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు. మొత్తం 44 4 బస్తాల స్టాక్ నుండి గన్నారం గ్రామానికి 100 బస్తాలు పోగా మిగతా 200 భస్తాలకు తిరుమలయ పల్లి గ్రామ రైతులకు కూపన్లు ఇచ్చినట్లు తెలిపారు. కాగా స్టాక్ రిజిస్టర్ పంపిణీ రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్ పంపిణీ రిజిస్టర్ చెక్ చేయగా మొత్తం బస్తాలలో 26 బస్తాలు తక్కువగా ఉన్నట్లు తేలింది. దీంతో ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా యూరియాను నిలువ చేసుకున్న పిఎసిఎస్ డైరెక్టర్ దొంతర బోయిన యాదగిరిపై రైతుల సమక్షంలో విచారణ చేసి యూరియా బస్తాలను సిజ్ చేసి 6ఏ కేసు నమోదు చేసినట్లు ఏవో వీరభద్రం తెలిపారు. కాగా వచ్చిన బస్తాలన్నీ బిఆర్ఎస్ నాయకుల ఇండ్లలోకి వెళ్తున్నాయని, కాంగ్రెస్ నాయకులు అందడం లేదని రైతులు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుమలయ పల్లి, గన్నారం రైతులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడం శివాని చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం


- జేతురామ్ తండాలో హైజనిక్ వాటర్ క్యాన్‌లు పంపిణీ
- టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి





రాయపర్తి, ఆగస్టు 24 ప్రజాజ్యోతి : నిరుపేదలకు సేవ చేయడం శివాని చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం అని టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపర్తి ఈమండలంలోని జేతరం తండాలో తండా మహిళలకు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు బిల్లా శివానీ రెడ్డి స్మారకార్థం హైజెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తన కూతురు శివాని రెడ్డి స్మారకార్థం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వికలాంగులకు, అనాధలకు, ఆర్తులకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అన్నారు. పేదలకు సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి ఉన్నది అని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు సహాయపడుతున్నానని తెలిపారు. కుటుంబ సమస్యలతో బాధపడుతూ తమ పిల్లలను పై చదువులు చదివించలేని వారిని గుర్తించి వారికి పై చదువులు చదవడానికి అధిక సహాయం కూడా అందిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్,ఆకుల సురేందర్రావు, నయీం ,నరసింహమూర్తి, గుగులోత్ యాకోబు తండా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను తప్పుదోవ పట్టించేందుకు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాశం నరోత్తమ రెడ్డి








రాయపర్తి ఆగస్టు 24 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పిఎసిఎస్ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 26 యూరియా బస్తాలను ఆదివారం స్వాధీనం చేసుకున్న మండల వ్యవసాయాధికారి వీరభద్రం మరియు ఏఈఓ కావ్య. గ్రామంలో ఉన్న రైతులందరికీ యూరియా పంపిణీ చేస్తామని టోకెన్ నెంబర్లు ఇచ్చి, ఉదయం 4 గంటల నుండి క్యూలో ఉన్న ప్రజలనుఏమార్చి, యూరియాను పక్కదారి పట్టించిన గ్రామ బిఆర్ఎస్ నాయకులు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని బదనాం చేసే పనిగా ఉన్న ఇలాంటి వాళ్లను వారి ఇంటి దగ్గరికి వెళ్లి నిలదీసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య, సీనియర్ నాయకులు శీలా ఎల్లారెడ్డి, పొరుపల్లి మధుసూదన్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



కొత్తగూడ ఆగస్టు 24 ప్రజాజ్యోతి : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం వేలుబెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లాడి రాజు తండ్రి అల్లాడి ఎల్లయ్య అనారోగ్యంతో స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అల్లాడి ఎల్లయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య,స్థానిక గ్రామ సర్పంచ్ (మాజీ) వజ్జ వెంకటలక్ష్మి సురేందర్,రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ తెలంగాణ చల్ల నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి & ఎక్స్ ఎంపీపీ కొత్తగూడ బానోత్ విజయ రూప్సింగ్,కొత్తగూడ మాజీ జడ్పీటీసీ పులుసం పుష్పలత శ్రీనివాస్ మాజీ, ఎంపిటిసి బైరబోయిన సదానందం, కందుల సందీప్, కాంగ్రెస్ పార్టీ ఎన్ రోలర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శికాయితోజు ఉపేంద్ర చారి, చొప్పరి కుమార్, హంస వెంకట్నారాయణ,బొజ్జ జంపయ్య, రాజు వేలుబెల్లి గ్రామ కమిటీ నాయకులు నివాళులర్పించారు.

# గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- గణేష్ మండపాలకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి
- విద్యుత్తు శాఖ అనుమతులు పొందాలి
- డీజేలకు అనుమతి లేదు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- రాయపర్తి ఎస్సై రాజేందర్

రాయపర్తి, ఆగస్టు 24, ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ వారి విజ్ఞప్తి. మండలంలోని గ్రామాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై ముత్యం రాజేందర్ కోరారు.ఉత్సవ కమిటీ మండళ్లు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. గణేశ్ మండపాలకు కరెంట్ సరఫరా కోసం విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ ,అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. ప్రశాంతంగానిర్వహించుకోవాలన్నారు.గణేశ్ ఉత్సవాల పేరిట శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు.వివిధ గ్రామాల గణేశ నిర్వహణ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు అన్ని అనుమతులు, జాగ్రత్తలు తీసుకోవాలని కోరనైనది.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ





**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 24** బీబీపేట మండలంలోని ఇస్సానగర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. విగ్రహ దాత ఉప్పునూతల నందం గౌడ్ చే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ చేయించడం జరిగిందని గౌడ సంఘం అధ్యక్షులు రమణ గౌడ్ తెలిపారు..ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఉప్పునూతల రమణ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న చేసిన త్యాగాలను ఆయన ఆశయాలను గుర్తు చేశారు. మరియు విగ్రహ దాత ఉప్పునూతల నందన్ గౌడ్ ను గజమాల పూలదండలు శాలువాలతో ఇస్సానగర్ గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలోసన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఉప్పునూతల రమణ గౌడ్ డైరెక్టర్లు నర్సగౌడ్, శ్రీనివాస్ గౌడ్, దుబ్బగౌడ్, డి.నర్సగౌడ్, ఎల్ రాజగౌడ్, మురళీధర్ గౌడ్ మాజీ సర్పంచ్ వెంకట్ రత్నం గౌడ్, రాజారావు, బట్టుపల్లి నరేష్ గౌడ్, భూమా గౌడ్, మరియు గౌడ సంఘం సభ్యులు మరియు మండల గౌడ సంఘం సభ్యులు ఇస్తా నగర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం

– 24 యూనిట్ల రక్తం సేకరణ



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 24. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వర్ణయుగ శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవాన్ ఆలయంలో ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),కామారెడ్డి రక్తదాతల సమూహం,రెడ్ క్రాస్ సొసైటీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు,ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,18 సంవత్సరాల నుండి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరక ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకూ 4 వేలకు పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న సాయిమిత్ర సిండికేట్ సభ్యులకు,రక్తదాతలందరికీ ప్రశంస పత్రాలను అందజేసి సన్మానించడం నిర్వహించడం జరిగింది.ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని అన్నారు. రక్తదాతలు ప్రాణదాతలే అని,రక్తదాతల సేవలు వెలకట్ట లేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ వేదప్రకాష్, గంప ప్రసాద్,పర్శ వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

# సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం ఆర్టిఐ యాక్ట్



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 24.** ఆర్.టి.ఐ అనేది ఒక సాధారణ చట్టం కాదు ఇది సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం వ్యవస్థలో కూరుకుపోయిన అవినీతిని ప్రక్షాళన చేసి అధికారులలో పారదర్శకతను జవాబుదారితనాన్ని పెంపొందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది ఈ చట్టం. అని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చ చంటి ముదిరాజ్ అన్నారు. ఆదివారం సమాచార హక్కు చట్టం సమితి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఉ మ్మడి నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ వరంగల్ జిల్లాల నుంచి ఆర్.టి.ఐ కమిటీ రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సుర స్రవంతి మాట్లాడుతూ ఆర్ టి ఐ చట్టం గురించి గ్రామస్థాయిలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో సాధారణ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ కమిటీలోని సభ్యులందరూ ఒక ఉమ్మడి కుటుంబం వలె కలిసికట్టుగా ఉండాలని ఐక్యమత్యంగా సమస్యలపై పోరాటం కొనసాగించాలని కోరారు. ఆర్.టి.ఐ కార్యకర్తలు ప్రజా సమస్యలను యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లే క్రమంలో ఏమైనా సమస్యలు ఆటంకాలు అవరోధాలు ఉంటే రాష్ట్ర కార్యవర్గం దృష్టికి లేదా జాతీయ



కార్యవర్గం దృష్టికి తీసుకురావాలని తద్వారా వారి సలహాలు, సూచనలు పాటించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సెక్రెటరీ షేక్ ఖాసిం ఖాద్రి అన్నారు. గ్రామ స్థాయిలో మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆసక్తి ఉత్సాహం ఉన్న కార్యకర్తలు స్వచ్ఛందంగా ఈ కమిటీలు సభ్యత్వం తీసుకోవాలని ఇతర కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా కన్వీనర్ సుధాం విట్టల్, జుక్కల్ నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ బేగరి నాగభూషణం, ఎల్ ఎల్ బి విద్యార్థి (తెలంగాణ విశ్వవిద్యాలయం) మొహమ్మద్ బుర్హానుద్దీన్ పాల్గొన్నారు.

# జనహిత యాత్రలో పాల్గొన్న కాసుల

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 24.** ఆదివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో నిర్వహించే జనహిత పాదయాత్ర లో పాల్గొన్న తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్ నాయకులూ పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**బాన్సువాడ టౌన్ ప్రజాజ్యోతి ఆగస్టు 24.** వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించిన కోటగిరి మండలం, మరియు నసుర్లాబాద్ మండలం లోని వడ్డెర సంఘం నాయకులు యువకులుఈ కార్యక్రమంలో పాల్గొన్న బస్వాపూర్ మాజీ ఉప సర్పంచ్ కోడిదెల వెంకట్, కంశేట్పల్లి మాజీ ఉప సర్పంచ్ శివరాత్రి వెంకట్ ఇతర వడ్డెర బంధువులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడాకారులకు సన్మానం



**భిక్కనూరు ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం చేత ,కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ కోచ్ భరత్ రాజ్ మరియు నిరీక్షణ ,నందినీలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..క్రీడల్లో రాణిస్తూనే, చదువు పట్ల శ్రద్ధ వహించాలని, మునుముందు అన్ని అవకాశాలు అందిపుచ్చుకోవాలని కోరారు.

# దాబాలో సిట్టింగ్.. యజమానిపై కేసు..



**గాంధారి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ప్రకాశ్ దాబా నందు అనుమతి లేకుండా సిట్టింగ్ ఏర్పాటు చేసి, మద్యం సేవించుటకు అవకాశం కల్పించిన యజమాని అన్వేష్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ %–% "అనుమతి లేకుండా దాబాలు, హోటళ్లలో సిట్టింగ్ నిర్వహించడం, మద్యం సేవించేందుకు అనుమతించడం చట్టవిరుద్ధం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. యజమానులు తప్పక నిబంధనలు పాటించాలి" అని హెచ్చరించారు.

# బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు



**కమ్మర్ పల్లి ఆగస్టు 24:( ప్రజా జ్యోతి).** కమ్మర్‌పల్లి మండల చౌట్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థులకు వండిపెట్టే మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్వాహకులు శకుంతల, అశోక్, భార్యాభర్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేవలం బియ్యం మాత్రమే సరఫరా అవుతుండగా, మెనూ ప్రకారం విద్యార్థులకు వండిపెట్టాల్సిన బాధ్యత మాత్రం మా పై పడుతోంది.ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం వారానికి గుడ్లు, పప్పులు, కూరలు వండివ్వాల్సి ఉంటుంది. అయితే గత సంవత్సరం గుడ్ల పైసలు, ఇతర ఖర్చుల కోసం రావలసిన నిధులు విడుదల కాలేదు. దీంతో అప్పులు చేసి వండి పెట్టే పరిస్థితికి ఉండడంతో .ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే ఇస్తుంది. మిగతా వంట ఖర్చులు మేమే భరించాలి. ఆరవ తరగతి నుండి, ఎనిమిదవ తరగతి వరకు,8, రూపాయల15, పైసలు, తొమ్మిదవ తరగతి నుండి, పదవ తరగతి వరకు,10, రూపాయల నుండి,67, పైసల, గుడ్ల డబ్బులు ఐదు నెలలుగా రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం,అని వాపోయారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సమయానికి పోషకాహారంతో కూడిన భోజనం తినేలా చర్యలు తీసుకోవాలని, బకాయి తక్షణమే విడుదల చేయాలనీ ప్రభుత్వం ను కోరారు.

## నూతన గ్రామ దేవతలను


# ప్రతిష్టించిన తూంపల్లి గ్రామస్తులు



**సిరికొండ: ఆగస్టు, 24 (ప్రజా జ్యోతి)** నూతన గ్రామ దేవతలను ప్రతిష్టించిన తూంపల్లి గ్రామస్తులు. సిరికొండ మండలం తూంపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు నూతనంగా చెక్కిన గ్రామదేవతల ప్రతిమలైన పెద్ద పోచమ్మ, ఐదు చేతుల పోచమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ, పోతరాజు, అంపుడు పోచమ్మ, మత్తడి పోచమ్మ, సార్ గమ్మ, విగ్రహాలను ప్రతిష్టించారు. గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి అర్పించి పండగ చేసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు గ్రామ దేవతలతో వర్షాలు లేక ఆందోళన ఉన్న ప్రజలను వర్షాలు బాగా కురిపించి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు. గొడ్లు, గోదా, పిల్లాపాపలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడాలని గ్రామ దేవతలకు మొక్కుకున్నారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ తెడ్ల లక్ష్మణ్, వైస్ చైర్మన్ కుమ్మరి లింగం, మాజీ సర్పంచ్ బూస దేవరాజ్, ఇమ్మడి సాయిలు, చాకలి గోపి, తీగల నర్సయ్య, పల్లికొండ రాజన్న, అయినాల కర్ణాకర్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కట్టే కోత మిషన్, ద్విచక్ర

# వాహనం సిజ్ చేసిన ఫారెస్ట్ అధికారులు



**కమ్మర్‌పల్లి ఆగస్టు 24,ప్రజా జ్యోతి** కమ్మర్‌పల్లి మండలం కోనసం దర్ గ్రామ అడవిలో చెట్లను నరికేస్తున్నారని సమాచారం మేరకు వెళ్లి చూడగా అక్కడ వున్న లింబాద్రి పట్టుకొగా నరికిన కట్టెలను చూపించామని అడగగా గుట్ట ఎక్కి పారిపోయినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. అక్కడే అతనికి సంబంధించిన మోటారు సైకిల్. సెల్ ఫోన్, కోత మిషన్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఫారెస్ట్ అధికారి రవీందర్, బీట్ ఆఫీసర్ వరుణ్ లు తెలిపారు. అటవీ అధికారులు ఒక ద్విచక్ర వాహనం మరియు ఒక చెట్టు కోసే యంత్రాన్ని స్వాధీనం చేసుకుని అటవీ రేంజ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఉంచారు ఇలాంటి కార్యకలాపాలలో ఇతరులు ఎవరైనా పాల్గొంటే వారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# తీజ్ పండగ ర్యాలీ గ్రాండ్ సక్సెస్

- పోలీసు బందోబస్తు నడుమ
- ఉద్రిక్తంగా తీజ్ పండగ ర్యాలీవిజయవంతం
- పోలీసుల భారీ బందోబస్తు
- తీజ్ పండగకు అనుమతి లేకపోవడం వల్ల బంజారాల ఆగ్రహం
- తీజ్ పండగను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి
- అన్ని పండగలకుండా స్వేచ్ఛ బంజారాల పండగకు ఎందుకు లేదు..?
- ప్రజాస్వామ్యంలో బంజారా అంటే ఇంత చిన్న చూపా..?







**ఇందల్వాయి మండల( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు, 24** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి అంబేద్కర్ చౌరస్తా నుండి బంజారా సోదర సోదరీమణులు సోదరులు, సోదరీమణులు తీజ్ పండగలో భాగంగా బతుకమ్మలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో బంజారా లు సంవత్సరానికి ఒకసారి జరుపుకునే తీజ్ పండగలో తమకు కేటాయించిన 787 సర్వే నెంబర్లో తమని తీజ్ పండగ జరుపుకోకుండా అధికార యంత్రాంగం,పోలీసులు అడ్డుకుంటున్నారన్నారు. అనంతరం బంజారా జిల్లా నాయకులు రాజు నాయక్ మాట్లాడుతూ బంజారాల పట్ల చిన్న చూపు చూడడం సరైనది కాదని అన్నారు.బంజారాల జరుపుకుంటున్న పండుగ పట్ల ఇలాగే అణిచివేస్తే రాష్ట్రవ్యాప్తంగా తమ నిరాసనలను రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా, మండలాల వారీగా ఉదృతం చేస్తామని వారు మండిపడ్డారు,ఇకనైనా ప్రభుత్వం స్పందించి తీజ్ పండగను రాష్ట్ర పండుగ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు దీనికి స్థానిక నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే స్పందించి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని వారు ఈ సందర్భంగా కోరారు. బంజారాలకు పండగలను జరుపుకునే స్వేచ్ఛని ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా బంజారాల సదర్ నాయక్ రాజు నాయక్ మండల ప్రెసిడెంట్ అధ్యక్షులు తుకారం నాయక్. మండల యూత్ అధ్యక్షులు సతీష్ నాయక్ ఉపాధ్యక్షులు బాదావత్ వసంత్ రావు నాయక్ జగత్ సింగ్ నాయక్ కుమార్ నాయక్ దేవి నాయక్ ఉదయ నాయక్ అనిల్ నాయక్ ఉత్సవాల ఉపాధ్యక్షులు వెంగళరావు నాయక్ తేజ్ చైర్మన్ నారాయణ బాబురావు మోతిలాల్ నాయక్ సతీష్ నాయక్ ప్రతి తాండ బెదమనుషులు ప్రతి యూత్ పిల్లలు ప్రతి ఒక్కరూ తీజ్ పండుగలో పాల్గొన్నారు

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: నిజామాబాద్ సీపీ



**సిరికొండ: ఆగస్టు, 24( ప్రజా జ్యోతి)** ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య. నాపై ర్యాగింగ్ చేశారని నిజామాబాద్ వీక్లీ మార్కెట్ కు చెందిన రాహుల్ రెడ్డి ఎంబిబిఎస్ స్టూడెంట్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీసులకు కంప్లైంట్ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య స్పందిస్తూ పాఠశాలలు, కాలేజీ లో ర్యాగింగ్ కు పాల్పడితే తీవ్ర పరిమాణాలు తప్పవని సిపి స్పష్టం చేశారు. విద్యా సంస్థల పరిధిలో శాంతిభద్రతలను భంగం కలిగే రీతిలో ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు ఒక్కరిని ఒకరు గౌరవిస్తూ హింసకు దూరంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్ కు గురయ్యే విద్యార్థులు తక్షణమే తమ బాధను సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు తెలియజేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో రాహుల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు వివరాలను సిపి వివరిస్తూ నిజామాబాద్ మెడికల్ కాలేజీలో 2021 నుండి ఎంబిబిఎస్ చేస్తున్నాడు ఇతను డే కాలర్స్ గా ఉన్నందున ఇతని సీనియర్ అయినా సాయిరాం పవన్ మొదటి సంవత్సరం నుండి బూతు మాటలు తిడుతూ ర్యాగింగ్ చేసేవారు. రాహుల్ రెడ్డి ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఇతని యొక్క సీనియర్ అయిన సాయిరాం పవన్ , రాహుల్ రెడ్డి అటెండెన్స్ రిజిస్టర్ తీసుకొని ఐదు రోజులు రానట్టు రిజిస్టర్లో ఆబ్సెంట్ వేశారు. ఈ విషయం గురించి అడిగితే నీవు ఎవడివి రా అడగడానికి అని బెదిరించి జూనియర్ సీనియర్ గా రెండు బ్యాచ్లు విడదీసి గొడవను సృష్టించారు. దీనిని ఆసరాగా తీసుకుని రాబోయే గణేష్ నిమజ్జనాన్ని ఎలా నిర్వహిస్తారు. మేం చూస్తామంటూ బెదిరించి చివరకు శనివారం సాయంత్రం రాహుల్ రెడ్డి స్నేహితులతో ఫోన్ చేయించి పిలిపించి సెటిల్ చేసుకుందాం రా అని రాహుల్ రెడ్డి ని మెడికల్ హాస్టల్కు పిలిపించారు. రాహుల్ రెడ్డి స్నేహితులతో కలిసి హాస్టల్ కు వెళ్లేసరికి అక్కడ సుమారు 15 మంది సీనియర్లు ఉన్నారు. వీళ్ళు నన్ను మళ్ళీ ర్యాగింగ్ చేసే విధంగా గోడకుర్చీ జిఎంసి సెల్యూట్ చేయించి అతని బయోడేటా పలుమార్లు చెప్పించారు. బట్టలు విప్పించి బయట తిరిగిపిస్తామని బెదిరించారు. స్నేహితులు ఆపడానికి వస్తే వాళ్లను కూడా కొడతామని బెదిరించారు. ఇదే మాదిరిగా సాయిరాం పవన్ మరియు శ్రావణ్, సాత్విక్, హృదయ పాల్, అభినవ్ పెద్ది, ఆదిత్య, అనే సీనియర్లు కలిసి రాహుల్ రెడ్డిని చేతులతో కొట్టి కాలేజీలో ఎలా ఉంటావో ఎలా తిరుగుతావో ఎలా పాస్ అవుతావో చూస్తామంటూ భయభ్రాంతులకు గురి చేశారు. వారి నుండి తప్పించుకొని పారిపోయి ఇంటికి వెళ్లి తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిపి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ర్యాగింగ్ కి ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని సీపీ తెలిపారు. ర్యాగింగ్ చేస్తున్నట్లు తెలిసిన లేదా గమనించిన ర్యాగింగ్ కు సహకరించిన వారి సమాచారం దగ్గర్లోని పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వాలని లేదా 100 డయల్ కు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659700కు సమాచారాన్ని అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య తెలిపారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్

## పహారాల నడుమ యూరియా అమ్మకాలు

– సీపీఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్



**కొమురవెల్లి,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)** పోలీసులను పెట్టి రాష్ట్ర ప్రభుత్వం యూరియా అమ్మకాలు జరపడం సిగ్గుచేటని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ పహారాల నడుమ యూరియా అమ్మకాలు జరపడం రైతులను అగౌరవపరిచినట్లే నని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో యూరియాను ఇద్దరు ఎస్ఐ లు 20 మంది కానిస్టేబుళ్ల బందోబస్తు నడుమ అమ్మకాలు జరపడం బాధాకరం అన్నారు. రైతులు యూరియా బస్తాల కొరకు రైతు వేదిక దగ్గర చిట్టి రాసిస్తేనే దుకాణంలో బస్తాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. ఇందుకేనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిందని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు హరిగోస పడుతున్నారని,రైతు కష్టాలను పట్టించుకునే నాధుడే లేడన్నారు. రైతాంగానికి సరిపడా యూరియా ఇవ్వడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, వచ్చే ఎన్నిక ల్లో రైతులే ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతారన్నారు. తక్షణమే మండలంలో యూరియా కొరతను అరికట్టి ,రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులను ఏకం చేసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తేలు ఇస్తారి కర్రోల ఎల్లయ్య,తాడూరి భరత్ కుమార్, సున్నం యాదగిరి, శ్రావణ చారి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ విరమణ పొందిన

## పంబాల ఏల్లయ్యకు ఆత్మీయ సన్మానం

– డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



**గజ్వేల్ ఆగస్టు 24 ప్రజా జ్యోతి** సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో ఉండి మచ్చలేని మనిషిగా అన్ని వర్గాల పిల్లలను అన్ని రంగాలలో రాణించడం కోసం తన చాయ శక్తుల కృషి చేసినటువంటి పంబాల ఎల్లయ్య కు గజ్వేల్ ప్రజ్ఞా గార్డెన్ లో జరిగిన పదవి విరమణ వీడ్కోలు సమావేశం లో జాతీయ కార్యదర్శి పి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు చెప్పారు.ఈ సందర్భంగా డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ ఎల్లయ్య ఉపాధ్యాయ వృత్తితో పాటు గ్రామాల్లోని యువతను చదువు వైపు మళ్లించడం కోసం రాత్రింబగళ్లు చైతన్యపరిచారు .మూఢనమ్మకాల పైన సాంఘిక దురాచారల పైన గ్రామాల్లో సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్య పరచడంలో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న పంబాల ఎల్లయ్య గారి సేవలు అమోగమనన్నారు.నిత్యం సమాజ చైతన్య కోసం సదస్సులు,సమావేశాలు,బహిరంగ సదస్సులు నిర్వహించరన్నారు.ఈ విడ్కోలు సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం బెంచీల ఏర్పాటు

– మహేందర్‌ను అభినందనల వెల్లువ





**సిద్దిపేట,ఆగస్టు24,(ప్రజాజ్యోతి):–** సిద్దిపేట నుండి ముస్తాబాద్ వెళ్లే ప్రయాణికులు కూర్చోవడానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు బెంచీలను ఏర్పాటు చేసి వారి ఇబ్బందులను తొలగించారు. ముస్తాబద్ చౌరస్తాలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందిని సిద్దిపేట బస్ డిపో మేనేజర్ రఘుకుమార్ స్థానిక 14 వ కాంగ్రెస్ నాయకులు అలకుంట మహేందర్ దృష్టికి తీసుకురాగా ముస్తాబాద్ చౌరస్తా బస్ స్టాప్ ఐదు బెంచీలను ఏర్పాటు చేశారు. అ రఘు కుమార్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట మహేందర్ కు తెలిపగా వెంటనే స్పందించి ఐదు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. తక్షణమే స్పందించి ప్రయాణికులకు సౌకర్యాన్ని కల్పించినందుకు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ముస్తాబాద్ చౌరస్తా బస్టాప్ వద్ద ఒక కండక్టర్ కావాలని స్థానిక కౌన్సిలర్ కోరగా కండక్టర్ ను ఇక్కడ ఏర్పాటు చేశామని ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కూర్చోడానికి బెంచీలు కూడా అందుబాటులో ఉంటాయని ఏ సమయానికి బస్ లు వస్తాయని తెలుసుకోవడానికి బోర్డులు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు ప్రయాణికులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ బాలకిషన్ గౌడ్, వెంకటేశం, రవీందర్ గౌడ్, శ్రీకాంత్, గోపీలు పాల్గొన్నారు.

## మట్టి గణపతుల పంపిణీలో రామకోటి రామరాజు కృషి అమోఘం

- 21 సంవత్సరాల నుండి పంపిణి రామకోటి సంస్థ ఘనత
- మట్టి గణపతులనే వాడాలని కరపత్రాలు ఆవిష్కరణ
- నాడు 20 నుండి నేడు 2000 గణపతుల పంపిణి అమోఘం
- మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 24 ప్రజా జ్యోతి** మట్టి గణపతులనే వాడాలని గత 21 సంవత్సరాలనుండి ప్రచారాన్ని నిర్వహించి గణపతులను అందజేస్తున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. ఆదివారం మట్టి గణపతులకు సంబందించిన కరపత్రాలను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సి వంటేరు యాదవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టరప్ ప్యారీస్ గణపతుల వల్ల జీవరాసులకు హాని కల్గుతుందన్నారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారు గత 21 సంవత్సరాలనుండి మట్టి గణపతులను భక్తులకు అందించడం అన్నది అయన అపారమైన భక్తి అమోఘం అన్నారు. గజ్వేల్ లో ఎవరు పంపిణి చేయని సమయంలోనే రామకోటి రామరాజు పంపిణి చేశారన్నారు. మొదటిగా నాడు 20 గణపతుల నుండి మొదలు కొని నేడు 2000 మట్టి గణపతులను అందిస్తున్నాడంటే ఆయన నిస్వార్ధ రామభక్తి అభినందనీయమని మాటలకు అందనిదన్నారు. రాముని కోసమే జీవితాన్ని అంకితం చేసి నేడు మరో రామదాసుగా ప్రజలు నాలుకల్లో నిలిచారన్నారు. 500కోట్ల రామనామాలను పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టడం భక్తి రంగానికే గర్వకారణం అన్నారు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిమాట్లాడుతూ భగవంతుని సేవలో ప్రతిరోజు గడపడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే అతని తపన ఆరాటం 21 సంవత్సరాలనుండి మట్టి విగ్రహాల పంపిణిలో కనబడుతుందన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ ఎన్నో ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తుల్లో చైతన్యాన్ని తీసుకురావడం రామకోటి రామరాజుకె సాధ్యం అన్నారు. మట్టి విగ్రహాలను 21 సంవత్సరాలనుండి ఉచితంగా పంపిణి చేయడం అన్నది రామ భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కనకాచారి, రాళ్లబండి లక్ష్మణ్ చారి, నిమ్మ రమేష్ పాల్గొన్నారు.

## మేమెంతో మాకాంత వాటా కల్పించాలి

– టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకర బోయిన మహేష్



**సిద్దిపేట ఆగస్ట్24(ప్రజాజ్యోతి):–** ముదిరాజులను బి.సి.డి నుండి బి.సి.ఏ కి మార్చాలని టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకరి మహేష్ డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజు తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ మాట్లాడారు. తెలంగాణ ముదిరాజు పోరాట సమితి ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించామన్నారు. ముదిరాజులు సమస్యలతో పట్నం బాట పట్టకుండా మేమే పల్లె పల్లెలు తిరుగుతూ ముదిరాజుల సమస్యలు పరిష్కరించెంతవరకు ముదిరాజులము వెనుకడుగు వేయమని వెల్లడించారు. 57 యేండ్లు నిండిన మత్యకారులకు పింఛన్లు ఇవ్వాలని, 123కోట్ల చేప పిల్లలను పంపిణీ చేస్తామని చెప్పి మూడు కోట్ల చేప పిల్లలను ఇవ్వకుండా మభ్యపెడుతున్నారని , ముదిరాజులకు సరైన వాటా కల్పించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ముదిరాజుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ నుండి జడ్పీటీసీ పదవుల వరకు ముదిరాజుకు అవకాశం కల్పించాలని గ్రామలల్లో పెద్దమ్మ దేవాలయాల అభివృద్ధి కి రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందజేయాలన్నారు. మేమెంతో మాకాంత వాటా కల్పించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పారవేని రంజిత్ ముదిరాజ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు అశోక్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, కార్యదర్శులు కరుణాకర్,ప్రవీణ్ ముదిరాజ్, దుబ్బాక సత్తాన్న,శ్రీశేలం ముదిరాజ్, బుస్స వంశీ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్,దత్తు ముదిరాజ్, నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సురవరం ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

– మంద పవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి, సిద్దిపేట



**సిద్దిపేట,ఆగస్టు24, (ప్రజాజ్యోతి):–** సీపీఐ అగ్ర నేత,మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం భారతదేశానికి, కమ్యూనిస్టు ఉద్యామనికి తీరని లోటు అని, ఆయన స్పూర్తితో సమసమాజం కోసం ఉద్యమిస్తాం అని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.ఆదివారం రోజు సిద్దిపేట లోని స్థానిక ఎడ్ల గురువారెడ్డి భవన్ లో ఆయన సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి పార్టీ నాయకులతో కలిసి నివాళులు అర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ లో చేరి విద్యారంగా సమస్యలపై అలుపెరగని పోరాటం కొనసాగించిన సురవరం సుధాకర్ రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్యా వైద్య ఉపాధి హక్కులకై ఉద్యమించి భారత విద్యార్థి యువతను ఏకం చేశాడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు రథసారథిగా సిపిఐ నిర్మాణాన్ని పటిష్ట పరుస్తూ పాలకుల విధానాలపై సమరశంఖం పూరించాడని అన్నారు. రెండు పర్యాయాలు నల్లగొండ ఎంపీ గా ఎంపీగా గెలుపొందాడని అన్నారు. కార్మిక శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా పని చేయడంతో పాటు పలు పార్లమెంటరీ కమిటీలకు చైర్మన్ గా పనిచేశారని తెలిపారు. సిపిఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ 2012 మార్చి 31న పాట్నాలో జరిగిన సిపిఐ పార్టీ మహాసభలలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై మూడు పర్యాయాలుగా 2019 వరకు విశేష సేవలు అందించారని అన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత గల కమ్యూనిస్టు నాయకుడిగా అనేక భూ పోరాటాలు నిర్వహించి పేదలకు ఇంటి స్థలాలు సాధించి పెట్టారని, విద్యార్థి, యువత కార్మిక కర్షక అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి భారతదేశ ప్రజానీకానికి ఎన్నో సేవలు అందించారన్నారు.. విద్యార్థి రాజకీయాలనుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన్నపుడు దేశవ్యాప్తంగా విద్యార్థుల, యువజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని,విద్యార్థి యువజన నాయకుడిగా ఉన్నప్పుడే అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని ప్రపంచ రాజకీయాల మీద అవగాహన తెచ్చుకున్న మేధావి అని,తన ఆలోచనలతో,అనర్గళమైన ప్రసంగాలతో ప్రజలను ఉత్తేజ పరిచి, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించిన వ్యక్తి అని అన్నారు.. రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యుడుగా ఉన్నప్పుడు పార్లమెంటులో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం అని, నైతిక విలువలకు నిజాయితీకి కట్టుబడి ఉత్తమ కమ్యూనిస్టుగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.. మనదేశంలో ధనిక, పేద తేడాలు లేని దోపిడీలు లేని అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని పోరాటాల్లో పాల్గొని అనేక అక్రమ కేసులు,జైళ్లు, నిర్బంధాలు ఇబ్బందులు ఎదుర్కొని ధైర్యంగా పోరాడిన సురవరం సుధాకర్ రెడ్డీ ఉద్యమ స్ఫూర్తితో తన ఆశయమైన మార్క్సిజం, లేనినిజం వెలుగులో భారత దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు అన్ని వర్గాల ప్రజలు పోరాటాలలో పాల్గొనడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్,నాయకులు శివలింగు కృష్ణ,మిట్టపల్లి సుదాకర్, వేల్పుల ప్రసన్న కుమార్, రామగల్ల నరేష్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు

### టిప్పర్లకు అధికారులు

## వెంటనే పర్మిషన్లు కల్పించాలి

– టిప్పర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె

**సిద్దిపేట ఆగస్ట్23(ప్రజాజ్యోతి):–** సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మైనింగ్ శాఖ వాళ్ళు, రెవెన్యూ శాఖ అధికారులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని టిప్పర్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలో టిప్పర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టిప్పర్లు నిలిపివేసి నిరవదిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు మూడు నెలలుగా అధికారుల వేధింపులు తాళలేక టిప్పర్లు నడిపే పరిస్థితిలో లేమని రోజు టిప్పలు నడిపితే కానీ మా జీవనం గడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబ సభ్యుల బ్రతుకులు దుర్భరమైపోయాయన్నారు.. అలాగే టిప్పర్లపై ఫైనాన్స్ చేపించి ప్రతినెల ఇన్స్టాల్మెంట్లు కట్టలేక పోతున్నామన్నారు.. అధికారులు ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించి ప్రభుత్వ నిబంధన ప్రకారం తమకు పర్మిషన్లు ఇవ్వాలని అధికారులను ప్రభుతాన్ని వేడుకుంటున్నన్నారు.ఈ కార్యక్రమంలో అసోయేషన్ అధ్యక్షుడు బోదాస్ మల్లేశం, ఉపాధ్యక్షుడు ఈర్ల రంగం సభ్యులు సంపత్, ప్రశాంత్, రాజు, శ్రీను, శ్యామ్, మల్లేశం, అసోయేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంచాలి

– సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు





**సిద్దిపేట,ఆగస్టు 24(ప్రజాజ్యోతి):–** తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (టిపిఎస్ఏ) సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పి.భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రజనీకాంత్ రెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే కోశాదికారిగా జీ.సంపత్, ఉపాధ్యక్షులుగా సంతోష్ కుమార్, లింగం, కోశాధికారిగా జి సంపత్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా ఏం.రమేష్, ముఖ్య సలహదారులుగా జి వెంకటేష్, కిరణ్, ఉదయాకర్,మాళవిక, లావణ్య రెడ్డి, లీగల్ అడ్వైజర్ గా సిహెచ్ సంతోష్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును కలిసారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని హరీష్ రావు అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ను సామాజిక బాధ్యత వైపు చైతన్యం తేవాలని సూచించారు.పిల్లలు డ్రగ్స్ ఆన్ లైన్ గేమ్స్ వైపు వెళ్లకుండా అవగాహన కలిపించాలని చెప్పారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ త్వరలోనే నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. ఈ టిపిఎస్ఎ అసోసియేషన్ కి గౌరవ అధ్యక్షులుగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఉంటారన్నారు. ఎన్నిక ముందు ఎమ్మెల్యే హరీష్ రావును కలిసి సలహా సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల్లో టిపిఎస్ఎ సభ్యులు పాల్గొనడం జరిగింది. తమపై నమ్మకం పెట్టి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శ సురవరం సుధాకర్ రెడ్డికి విప్లవ జోహార్లు

**జహీరాబాద్,ఆగష్టు 24( ప్రజా జ్యోతి న్యూస్)** సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్. సురవరం సుధాకర్ రెడ్డి కి శనివారం రోజు సీపీఐ డివిజన్ సమితి నివాళులర్పించడం జరిగింది. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్ మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఒక్కగొప్ప లెజండ్ ను మంచి నాయకుని కోల్పోయమని ఆయన లేని లోటు తీర్చిలే మని ఆయన అన్నారు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి జననం 1942 గద్వాల్ జిల్లా ఉండవేలి మండలం కంచుపడలోభూస్వామ్య కుటుంబంలో జన్మించిన ఆయన ప్రజల సమస్యలు దృష్టిలో పెట్టుకొని విద్య అభ్యా సంలో విద్యార్థుల కోసం వారి సమస్యలపై ఆలోచించి 15 సంవత్స రాల కె విద్యార్థి దశలో చేరి 1960లో ఏఐఎస్ ఎఫ్ స్టూడెంట్ ఫెడరేషన్ లో జైన్ అవ్వడం జరిగింది. విద్యార్థుల సమస్యల పై ఉద్యమాలు చేపట్టారు. అదే ఆలోచన తరహాలో రాజకీయ ములోకి ప్రవేశించి వివిధ రాజకీయ ప్రస్థా నంలో కి ఎంట్రీ ఇచ్చి వివిధ కొన్నలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని నల్గొండ పార్లమెంట్ స్థానము నుండి ఎంపీ గా ఎన్నికయ్యారు. 2000 సంవత్సరంలో ఏపి రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైనారని అన్నారు. సీపీఐ డివిజన్ కార్యదర్శి కె. నర్సిములు మాట్లాడుతూ ఆయన రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నపుడు లక్షలాది మందికి ఇండ్ల స్థలల కొరకై పోరాడి ఇండ్ల స్థలలు ఇప్పిచిన ఘనత ఆయనది భూములు లేని వారికి దునేవాడిదే భూమిరా అనే నినాదంతో భూములు దున్ని పెద ప్రజాలకు భూములు పంచిపిచిన ఘనత ఆయనది. రెండు సార్లు జాతీయ కార్యదర్శిగా ఎన్నికైప్రజల ఆశయాల సాధన.కొరకై పోరాటాలు నిర్వయించారు.దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పొచ్చించారూ పేద ప్రజలు మెచ్చే జననేతగా ప్రజల గుండెల్లో నిలిచారు. రాజకరుల కు సురవరం ప్రతాప్ రెడ్డి అంటేనే హడల్ ఆయన వారికి ఎదురు నిలిచి తెలంగాణ పోరాటం రాజకరుల నుండి విముక్తిని కల్గించడంలో ఆయన ముందు నిలిచారని అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి గారి సొంత తమ్ముని కుమారుడు సురవరం సుధాకర్ రెడ్డి. సురవరం ప్రతాప్ రెడ్డి ఆశయాల కొరకై వారి అడుగు జాడల్లో నడుచి ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారు సురవరం సుధాకర్ రెడ్డి ఆయన వారి అడుగు జడలోనే వేము కూడా నడుస్తామని వారి ఆశయ సాధన కొరకై ఉద్యమిస్తామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నివాళుఅర్పించిన వారిలో అఫ్జల్, అజార్, మైనోద్దీన్, ఖాజా, రాములు, పాండు, ఆసిఫ్, ఇస్మాయిల్. యదుల్, రవి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి

– పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాల్ రెడ్డి



**ఘట్ కేసర్, ఆగస్ట్ 24 (ప్రజా జ్యోతి) :** బ్రహ్మకుమారి సోషల్ సర్వీసింగ్ యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే విశ్వ సౌభ్రాతృత్వ దినోత్సవం సెకండ్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ దాది ప్రకాష్ మని స్మృతి ద్వితీయ సంవత్సరం సందర్భంగా పోచారం మున్సిపాలిటీ టౌన్షిప్ బ్లాక్ ఏ, బి 10 ఫ్లాట్ లో నిర్వహించారు, లైన్స్ క్లబ్ మరియు ఆదిత్య హాస్పిటల్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో ఈ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసి మనిషి ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లు అవుతారని, ఈ క్యాంపు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఏడు గంటలకు నిర్వహించబడుతుందన్నారు, ఇప్పటివరకు దాదాపు వంద మంది పైగా రక్తదానంలో పాల్గొంటారని అనుకుంటున్నామన్నారు, రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడ వచ్చని, ఒక వ్యక్తి రక్తాన్ని ఎన్నిసార్లు అయినా దానం చేయొచ్చన్నారు. మీ దాతృత్వం మరొకరి జీవితంలో సరికొత్త ఆశను చిగురింపజేస్తుంది. సాటి మనిషి ప్రాణాలు కాపాడటంలో రక్తదానానికి మించిన దానం లేదు. రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అన్నారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డాక్టర్లు డాక్టర్ కమల డాక్టర్ విజయకుమార్ వారి బృందం మరియు ఆదిత్య హాస్పిటల్ బ్లడ్ సెంటర్ మెట్టు బాల్ రెడ్డి దంపతులు ఈ శిబిరంలో పాల్గొన్నా రు, అనంతరం నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ ను కలిసి శాలువాతో సన్మానించారు,

## ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేసిన మిరియాల ప్రీతం

– టిపిసిసి జనరల్ సెక్రటరీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో నిర్వహణ





**శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పర్వదినాన పురస్కరించుకుని మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ ప్రశంసనీయం అని జగదీశ్వర్ గౌడ్ అన్నారు.మిరియాల ప్రీతం ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సుమారు 3 వేల మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం టిపిసిసి జనరల్ సెక్రటరీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,రంగారెడ్డి డిసిసి వైస్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్, గిరి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... మిరియాల ప్రీతం తమ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహిస్తారు.మట్టి వినాయకులు పూజించడం ద్వారా పర్యవరానికి ఎంతో మేలు చేసిన వాళ్ళు అవుతామని భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండడానికి కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మనందరికీ ఉందని ఆయన పేర్కొన్నారు పిఓపి వినాయక విగ్రహాలు వాడటం వల్ల నీటి కాలుష్యం బాగా వ్యాప్తి చెందుతుం దని మట్టి విగ్రహాలని అందరూ పూజించాలని ఈ యొక్క సందర్భంలో ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం విజయ భాస్కర్, గిరి, సాయి, టిల్లు, మనీ, వెంక టేష్, మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆండ్రూస్ స్కూల్‌లో సౌత్ యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ శిక్షణ తరగతులు ప్రారంభం



**బాలానగర్, ఆగస్ట్ 24 (ప్రజా జ్యోతి) :** క్రీడలను కేవలం ఆటలుగానే కాకుండా ఒక మంచి కెరీర్‌గా కూడా ఎంచుకోవచ్చని అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్ అన్నారు. నగరంలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ సంయుక్తంగా ప్రారంభించిన కొత్త ఫుట్‌బాల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు భవిష్యత్తుకు మంచి అవకాశాలను అందిస్తాయని చెప్పారు. అలాగే, దేశవ్యాప్తంగా యువ ప్రతిభను ప్రోత్సహించడానికి సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ అనేక పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని తెలిపారు. ఐర్లాండ్ దేశానికి చెందిన టెర్రీ పీలాన్ మాజీ లెఫ్ట్–బ్యాక్ ఆటగాడు. ఆయన మాంచెస్టర్ సిటీ, చెల్సియా, ఎవర్టన్ వంటి ప్రపంచ స్థాయి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఐర్లాండ్ తరపున 42 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 1994లో ఫిఫా ప్రపంచ కప్‌లో కూడా ఆడారు. ప్రస్తుతం ఇండియాలోని సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు కేరళ బ్లాస్టర్స్‌కు కూడా కోచ్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధి స్టీవెన్, క్లబ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం టెర్రీ పీలాన్ బెలూన్‌లను గాలిలోకి వదలి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. చివరిగా, విద్యార్థులు పీలాన్‌తో కలిసి ప్రత్యేక శిక్షణా సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు ప్రోత్సాహం అందించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంతోని తండాలు గ్రామాలు అభివృద్ధి





– బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం
– ఆరుమంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బేస్మిట్ నిధులు మంజూరు
– బషీరాబాద్ మండల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి గోపాల్

**బషీరాబాద్ ఆగస్టు 24 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తండాలు గ్రామాల అభివృద్ధి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేదే కాంగ్రెస్ ప్రభుత్వమని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్ అన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అసెంబ్లీ ఎలక్షన్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానీ మాట ఇచ్చారు మాట ప్రకారంగా మా భోజ్య నాయక్ తండకు పది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. 9 మంది లబ్ధిదారులు ఇండ్లకు ముగ్గు వేసి ప్రారంభించార. వీటిలో ఆరుమంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బేస్మిట్ పూర్తి అవడంతో వారికి అకౌంట్లో ఒక్కొక్కరికి ఒక లక్ష చొప్పున వారి అకౌంట్లో జమ అయిందని మిగతా వారికి కూడా త్వరలో అమౌంట్ పడతాయని అన్నారు.మా తండాలో ఉన్న సోమసాద్ మందిరంకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బాత్రూంలకు ఐదు లక్షల నిధులు మంజూరు చేశారు. అట్టి పనులు కూడా పూర్తి చేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారంగా కాంగ్రెస్ పార్టీ దుశలవారీగా ఒక్కొక్క హామీ నెరవేరుస్తుంది. ఎవరు కూడాఅ ధైర్య పడవద్దు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రజాక్షేత్రంలో ఉంటూ ఎక్కడ కూడా అవినీతి తావు లేకుండా అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు. భోజ్యనాయక్ తాండకు ఇంకా 15 ఇండ్లు ఎమ్మెల్యే మంజూరు చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తండాలో చేపట్టడం జరుగుతుంది అని అందుకు అన్నివేళల సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి మా గ్రామం తరపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

## మెడికవర్ హాస్పిటల్ సౌజన్యముతో మెగా ఉచిత వైద్య శిబిరం




అన్నపూర్ణ ఎంక్లేవ్‌లో తాడిబోయిన రామస్వామి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 24 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో గల అన్నపూర్ణ ఎంక్లేవ్ నందు మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం.9.00 ల నుండి మధ్యాహ్నం గం. 1.30 వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో ఎత్తు, బరువు,దంత, రక్తపోటు, షుగర్, పల్స్,కంటి, ఈ.సీ.జీ. ఊపిరితిత్తుల పరీక్షలు మొదలగు నవి నిర్వహించారు.వైద్యులు డాక్టర్ మనోజ్ (జనరల్ ఫిజిషియన్),డాక్టర్ మల్లికార్జున్ (కౌ డెంటల్), డాక్టర్ విజన్ ఐ హాస్పిటల్ డాక్టర్ అబ్దుల్ సాహిద్ తదితరులు వైద్యసేవలు అందించారు.

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ...మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు.అని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కావున,కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్, పాలు,పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు.

సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు,పొగాకు ఉత్పత్తులు,ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు.అనారోగ్యంగా ఉంటే,అశ్రద్ధ చేయకుండా,వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు,సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో కాలనీ నాయకులు ఫోలా కోటేశ్వరరావు గుప్తా, జైపాల్ రెడ్డి, అంతి రెడ్డి,సుధాకర్,రాజేష్, శ్రీమతి వాణి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్,హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో 90 మందికి వైద్యసేవలు అందించారు.

## బాడీబిల్డింగ్లో భారత్ నుంచి ప్రపంచ ఛాంపియన్లు రావాలి

– భారత్‌లో బాడీ బిల్డింగ్ అనగానే స్టెరాయిడ్‌తో బాడీ బిల్డ్ చేస్తారన్న అపోహ ఉంది
– సినీ హీరో అల్లు శిరీష్ – శంషాబాద్‌లో నిర్వహించిన డెక్కన్ అప్రైజింగ్ 2025'కు అపూర్వ స్పందన









**రాజేంద్రనగర్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** భారత్ నుంచి క్రికెట్లో ప్రపంచ చాంపియన్లు వచ్చినట్టే, బాడీబిల్డింగ్లో కూడా ప్రపంచ ఛాంపి యన్లు రావాలని సినీ హీరో అల్లు శిరీష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు 'డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన లభించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ హీరో అల్లు శిరీష్ హాజరై మాట్లాడుతూ నా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఫిట్నెస్ అభిమానిగా చాలామందికి తెలుస న్నారు. అన్ని ఫిట్నెస్ వేదికలలో ఎంతో ఇష్టమైనది ఈ ఐసీఎన్ అన్నారు. భారత్లో బాడీ బిల్డింగ్ అనగానే స్టెరాయిడ్ తో బాడీ బిల్డ్ చేస్తారన్న అపోహ ఉందన్నారు. కానీ ఐసీఎన్ మాత్రం దీనికి విరుద్ధంగా నిలుస్తుం దన్నారు. ఇది ప్రపంచవ్యాప్త సహజ బాడీబిల్డింగ్ పోటీ అన్నారు. ఒలింపిక్ క్రీడాకారులను పరీక్షించే వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ద్వారానే క్రీడాకారులను పరీక్షించనున్నారని తెలిపారు. తద్వారా విజయం ఏళ్ల తరబడి కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ఫలితంగా వస్తుంద న్నారు. సహజ బాడీబిల్డింగ్ పట్ల నా ఆసక్తి మళ్లీ పెరిగింద న్నారు. నా ట్రైనర్ తరుణ్ ఆయన ఒక ఐసీఎన్ అథ్లెట్ అన్నారు. గత ఏడాది నుంచి ఆయన మార్గదర్శకత్వంలో మళ్లీ నా శరీరాన్ని తీర్చిదిద్దుకోగలిగానని చెప్పారు. నిజమైన ఫిట్నెస్ అనేది ఎలాంటి షార్ట్కట్లు లేకుండా సాధించవచ్చనే నమ్మకం కలిగిందన్నారు. హైదరాబాద్లోనే 450కి పైగా ఐసీఎన్ అథ్లెట్లు ఉన్నారంటే ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈ సహజ బాడీబిల్డింగ్ కమ్యూనిటీ నిరంతరం విస్తరిస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. యువతకు నా విజ్ఞప్తి ఒక్కటే.. శరీరాన్ని తీర్చిదిద్దుకోవ దానికి స్టెరాయిడ్లు అవసరం లేదన్నారు. సరైన ఆహారం, సరైన ట్రైనర్ మార్గదర్శకత్వం, నిరంతర క్రమశిక్షణ ఉంటే అద్భుతమైన శరీరాకృతిని సాధించవచ్చన్నారు. షార్ట్కట్లు ఆరోగ్యానికి హానికరమన్నారు. ఆరోగ్యం విషయంలోఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడ వద్దన్నారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు నా మనవి ఒక్కటే బాడీబిల్డింగ్ను అధికారికంగా గుర్తించా లన్నారు. క్రీడాకారులకు స్పాన్సర్షిప్పు అందించాలన్నారు. ఎందుకంటే, బాడీబిల్డింగ్, పవర్లిఫ్టింగ్ క్రీడలు ఒలింపిక్స్లో గుర్తింపు పొందిన క్రీడలు అన్నారు. ఈ గుర్తింపు కూడా లేని క్రికెట్కే మన దేశంలో ఎంత ప్రాధాన్యం ఉందో అందరికీ తెలుసన్నారు. భారతదేశంలో బాడీబిల్డింగ్ తగిన గుర్తింపును లేకపోయినా, ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. క్రీడాకారులకు గౌరవంతో పాటు ప్రైజ్ మనీ కూడా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఎస్ ఇండియా ఐసిఐసి యూఏఈ అధ్యక్షుడు డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జె ఆచార్య, ఐసిఐసి ఇండియా జోయ్ కాంట్లీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్దేవుపల్లి కాటేదాన్ పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం

– ప్లైవుడ్ గోడౌన్లో భారీగా ఎగిసిపడ్డ మంటలు – మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
– అగ్నిప్రమాదంలో కాలిపోయిన కోళ్లు, మేకలు – ప్లైవుడ్ గోడౌన్‌లో ఉన్న ప్లైవుడ్ పూర్తిగా దగ్ధం, లక్షల్లో ఆస్తి నష్టం





**రాజేంద్రనగర్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** ఓ ప్లైవుడ్ గోడౌన్ లో ఒక్కసారిగా మంటలు చల్లని కి పూర్తిగా దగ్ధమై కోళ్లు మేకలు మృతి చెందిన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామిక వాడలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్పల్లి డివిజన్ లోని పారిశ్రామిక వాడలో ఓ ప్లైవుడ్ గోడౌన్లో ఆదివారం ఒక్కసారిగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఆ మంటను దాటితే చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో ప్రజలు పరుగులు తీశారు. ఆ మంటలకు ప్లైవుడ్ పూర్తిగా దగ్ధమై దట్టమైన పొగ రావడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ అగ్ని ప్రమాదంపై వెంటనే స్థానికులు పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన పోలీసులు అగ్నిమాపక సిబ్బంది వచ్చి ప్లయ్యూడ్ గోడౌన్లో లెగిసిపడ్డ మంటలను ఆర్పి వేశారు. అప్పటికే గోడౌన్ లో ఉన్న ప్లైవుడ్ పూర్తిగా కాలిపోయిందని అన్నారు. ప్లైవుడ్ గోడౌన్లో ఉన్న మేకలు, కోళ్లు కూడ కాలిపోయి మృతి చెందాయి. ఈ అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోయినా గోడౌన్లో ఉన్న ప్లైవుడ్ పూర్తిగా కాలిపోవడంతో లక్షల్లో ఆస్తి నష్టం సంభవించిందని భావిస్తున్నారు.మైలార్దేవుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్లే జరిగిందని భావిస్తున్నారు.

## ఛత్రజీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రినీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి





**పరిగి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోనీ రామ్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఛత్రజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆదివారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి డాక్టర్లకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా డాక్టర్ సారా రాజేందర్ మాట్లాడుతూ ఛత్రజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం లో విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ అలాగే పరిగి పట్టణము లో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడ్ ప్లేస్ ఫార్మసీనీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి




**పరిగి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని బాహార్ పేట్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మెడ్ ప్లేస్ ఫార్మసీనీ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, రవికుమార్, రవీందర్ తోపాటు పరిగి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పరిగి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ మారమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 16:00 గంటల వరకు అన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని హరి కృష్ణా ఏఇ/ఓపి/పరిగి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావునా ఇట్టి సమయంలో విద్యుత్ ఉద్యోగులకు సహకరించగలరని కోరారు.

## ఘనంగా శ్రావణమాసం భజన ముగింపు





**బషీరాబాద్, ఆగస్టు 24 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ దేవాలయం శ్రావణమా సం నెలరోజుల భజన ఘనంగా నిర్వహించిన శుభ సందర్భంగా ఇట్టి భజనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన దేవాలయ శాశ్వత ధర్మకర్త మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణ రావు మహారాజ్ కి ఆలయ కమిటీ తరపున ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించిన దేవాలయ ప్రధాన పూజారి జయరాం చారి, మాజీ వార్డ్ మెంబర్ సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

**జీవన్గి మహాత్మా గాంధీ శ్రావణమాసం భజన ముగింపు :** బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామం మహాత్మా గాంధీ ఆఫీస్ నందు శ్రావణమాసం నెలరోజులు భజన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఎస్సీ వాడలో ఘనంగా పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. మహాత్మా గాంధీ భజన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, బసప్ప,బాలకృష్ణ, భీమప్ప, నర్సింలు, లక్ష్మప్ప, నర్సింలు, రాజు, గోపాల్, ప్రభాకర్ మహాదే వప్ప, ఈరప్ప, రాజు, చంద్రప్ప,సంజీవరావు, వెంకటప్ప, నాగప్ప, బాలప్ప, దస్తప్ప, నాగప్ప కల్లప్ప,మొగులప్ప, ఆనందం, మొగులప్ప, నర్సప్ప, కిష్టప్ప, ఆనందం, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

– 6 వేల వినాయకుల పంపిణీ చేసిన కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 24 (ప్రజాజ్యోతి) :** శేరిలింగం పల్లి నియోజకవర్గం చందా నగర్‌లో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ఫౌండే షన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ మేరకు ఆదివారం హోప్ ఫౌం డేషన్ కార్యాలయం వద్ద వినా యకుల పంపిణీ కొండ విజయ్ ప్రారంభించారు. మట్టి విగ్రహాలను బుధ వారం ఉదయం వరకు అందచేయనున్నట్లు ఆయన తెలిపారు. విగ్రహాలతో పాటు వ్రత కల్పం పుస్తకాలను అందచేయనున్నట్లు కొండ విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్ అన్నారు. అదేవిధంగా మట్టి వినాయకులను పూజించడం వల్ల మన యొక్క పర్యావరణమ కాపాడుకున్న వాళ్ళమవుతామని చెరువులు కుంటలు కలుషి తం చేయకుండా వీలైనంత వరకు మట్టి వినాయకులను పూజించాలని మన ఇంటిలోనే నిమజ్జనం చేసుకోవాలని ఆయన తెలిపారు. మన ఇంటిలోనే నిమజ్జనం చేసిన నీరు మట్టిని మన మొక్కలకు వేయడం మనకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొండ విజయ్ కుమార్ తెలిపారు.

## గాయపడిన గీత కార్మికుడికి పరామర్శ..

తుంగతుర్తి, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన గూడ వెంకన్న ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాడు. దీంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ కార్మిక విభాగ నియోజకవర్గ అధ్యక్షులు గౌడ చర్ల సత్యనారాయణ గౌడ్ ఆదివారం



మంచానికి పరిమితమైన గూడ వెంకన్నను పరామర్శించారు. వెంకన్న కుటుంబానికి అండగా ఉండి కల్లు గీత కార్మికుల కార్పొరేషన్ నుండి రావలిసిన ఐదు లక్షల రూపాయల ఎక్స్రేషియా మరియు ప్రమాద చికిత్సకు అయినా ఖర్చులను కూడ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు, పాల సంఘం చైర్మన్ ఎస్.కె యాకుబ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గడ్డం సోమేశ్,చింతకింది రామ్మూర్తి,తుప్పతురి వెంకన్న, పగిల్లా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

'ఝూం తక్ నకనఖ్.. ఝూం తక్ నకనఖ్..., ధన్నాక్ మిన్నాక్.. ధన్నాక్ మిన్నాక్, తరిగిడ తరిగిడ.. తరిగిడితా'..

# డప్పు కళామాపుత్రులు

- డప్పు కళతో ఉపాధి అవకాశాలు
- స్వయం ఉపాధి పొందుతున్న రావులపల్లి, వెంపటి డప్పు కళాకారులు
- డప్పు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి
- చింతకుంట్ల వీరయ్య: జానపద కళాకారుల సంఘం జిల్లా కోశాధికారి



తుంగతుర్తి, ఆగస్టు 24,(ప్రజా జ్యోతి):



ఈ బిడ్డలు...ఆది తాళం అంతరించి పోకుండా నడుంబిగించారు. అనాది వాయిద్య కళకు ప్రాణం పోసేందుకు గజ్జెకట్టి చిర్రె, చిటికెనతో బరిలోకి దూకారు. 'ఝూం తక్ నకనఖ్.. ఝూం తక్ నకనఖ్.., ధన్నాక్ మిన్నాక్.. ధన్నాక్ మిన్నాక్, తరిగిడ తరిగిడ.. తరిగిడితా' అంటూడప్పు వరుసలపై పట్టు సాధించారు. 'జజ్జనకరి జనారె..' శబ్దాలకు లయబద్ధంగా చిందులేస్తున్నారు.మండల పరిధిలోని రావులపల్లి, వెంపటి గ్రామాలకు చెందిన చింతకుంట్ల వీరయ్య, తప్పట్ల ఎల్లయ్య(పంతులు) ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాలలో చావులు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో తమ డప్పుతో చిందేస్తూ పది మందిని అలరిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారు. ఈ సందర్భంగా



డప్పు కళాకారుడు చింతకుంట్ల వీరయ్య మాట్లాడుతూ... నేను ఒక 20 సంవత్సరాల నుండి ఈ కళను నమ్ముకొని జీవనాన్ని కొనసాగిస్తూ.. మరో 10 మందికి ఉపాధి అవకాశాలు చూపిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిర్వహించే కార్యక్రమాలకు వెళ్తే వారిచ్చే కొద్దిపాటి ఆర్థిక ప్రోత్సాహంతో జీవనం కష్టసాధ్యంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డప్పు కళాకారుల తమ జీవనోపాధికి ప్రభుత్వం గుర్తింపు నిచ్చి ఆర్థిక సహాయం పరికరాలు పెన్షన్లు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## యాదాద్రి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులుగా ఓరుగంటి గోపాల్

ప్రధాన కార్యదర్శిగా దరిపెల్లి ప్రవీణ్ కుమార్.నియామకం

భువనగిరి,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్ష కార్య దర్శులను,జిల్లా కేంద్రంలోని కృషి ఐటిఐ ఆవరణలో ఆదివారం





కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం ఆధ్వర్యంలో వివిధమండలాల అధ్యక్ష కార్య దర్శులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శిగా దరిపెల్లి ప్రవీణ్ కుమార్ లను ఎన్నుకున్నారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ,జిల్లా కార్యవర్గాన్ని,త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలోని కుమ్మరుల సమస్యల,పట్ల నిరంతరం పోరాడుతూ పరిష్కరించే విధంగా,తమ కర్తవ్యం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ సూచనల ప్రకారం కార్యచరణ,చేపడతా మన్నారు.కుమ్మరులను బీసి బి నుండి బీసీ ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. కుమ్మరులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందితేనే తమ హక్కులను,సాధించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల కుమ్మరి సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## పుట్టపాకలో పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఆదివారం నాడు వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థులు 1998బి 99 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అంతా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహించారు. కుటుంబాలతో కలిసి వచ్చి పాత జ్ఞాపకాలను ఉపాధ్యాయులు స్నేహితులతో కలిసి పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏడుకొండలు, కల్పలత, వెంకటేశ్వర్లు, యాదయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శ్రీరాములు, మోహినుద్దీన్, రవీందర్, జలంధర్ తో పాటు 76 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక

### పద్మశాలి కుటుంబాలు ఒకే వేదికపైకి రావడం హర్షనీయం

### వివాహ సంబంధాలను కుదర్చడం సంతోషకరం

సూర్యాపేట టౌన్,ఆగస్టు 24(ప్రజాజ్యోతి): పెళ్లి సంబంధాలు చూడటం కష్టమైన నేటి రోజుల్లో పద్మశాలి కుటుంబాలను ఒకే వేదికపై తీసుకువచ్చి వివాహ సంబంధాలను కుదర్చటం సంతోషంగా ఉ ందని పద్మశాలి సేవ సమాజ ట్రస్ట్ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ సెంటర్ సమీపంలోని పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ భవనంలో పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు నచ్చిన, అన్ని విధాల అనుకూలంగా ఉండే సంబంధాలను కుదుర్చుకునేందుకు వధూవరుల పరిచయం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆదరించి అనేక పద్మశాలి కుటుంబాలు ఒకే వేదిక పైకి రావటం హర్షనీయమని అన్నారు. అనంతరం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి 100 దరఖాస్తులు రాగా, 300 మందికి





పైగా హాజరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యలగందుల లక్ష్మీనారాయణ, ట్రెజరర్ పెండెం కృష్ణ కుమార్, కార్యక్రమ నిర్వహకులు చలమల్ల వెంకటరమణ, మద్దూరి సుధాకర్, పున్న వెంకన్న, మిర్యాల సుధాకర్, యలగందుల నాగేశ్వరరావు,వరకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మా కుటుంబాలలో వెలుగు నింపారు సారూ... మీ చొరవకు జోహారూ..!

### సబ్ కలెక్టర్ ను సన్మానించిన యాదాద్రి భూ నిర్వాసితులు

మిర్యాలగూడ, ఆగస్టు 24,( ప్రజాజ్యోతి ):



రాష్ట్రానికి వెలుగులు పంచే ప్రాజెక్టు నిర్మాణం కోసం విలువైన తమ భూములను అప్పగించాం... ఏడేళ్లు నిరీక్షించాం... ఇకనైనా ఉద్యోగాలు వస్తాయో... రావో అని.. అనుమానంతో బ్రతికాం... కానీ మీరు చూపిన ప్రత్యేక చొరవతో.. ప్రభుత్వం మాకు ఉద్యోగాలు కల్పించింది. మా చిరకాల వాంఛ నెరవేరింది. మీ కృషి అమోఘం అంటూ వీర్లపాలెం గ్రామానికి చెందిన యాదాద్రి పవర్ ప్లాంట్ భూనిర్వాసితులు ఆదివారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఘనంగా సన్మానించారు. పూలదండలు వేసి, పుష్పగుచ్చాలిచ్చి, శాలువాల తో సత్కరించారు. ఈనెల 22న భూ నిర్వాసితులకు 355 మందికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడినప్పటి నుండి గానీ, అంతకుముందు గానీ ఏ ఒక్క ప్రాజెక్టు ద్వారా కూడా బాధిత కుటుంబాలకు ఇన్ని ఉద్యోగాలు కల్పించబడలేదని, ఇది తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి కావడం విశేషం అన్నారు. అది కూడా ఇక్కడ ప్రజా



ప్రతినిధిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతోపాటు, నిబద్ధత, అంకిత భావం కలిగిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రత్యేక చొరవ వలననే సాధ్యపడిందని అన్నారు. మా కుటుంబాల్లో వెలుగులు నింపిన వీరికి ఎంతగానో రుణపడి ఉంటామని అన్నారు. సబ్ కలెక్టర్ తో పాటు దామరచర్ల తహసిల్దార్ జవహర్లాల్, హిమబిందు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీర్లపాలెం మాజీ సర్పంచ్ ఆంగోతు పర్యా నాయక్, రూపావత్ దత్తు, ఆంగోత్ బాలు నాయక్, రూపావత్ శీను తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో చాయ్ మిల్లెట్స్ ప్రారంభం

### చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి): నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి





సర్వోత్తమ్ రెడ్డి,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు,డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ మిల్లెట్స్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.అనేక పౌష్టిక విలువలతో కూడిన చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు.మారుతున్న జీవన శైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో అనేక పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను అందించేందుకు బైరి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాయ్ మిల్లెట్స్ ఫ్రాంచైజ్ ను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.అనంతరం నిర్వాహకులు బైరి శ్యామ్ మాట్లాడుతూ తాము నూతనంగా ప్రారంభించిన చాయ్ మిల్లెట్స్ నందు ఊదలు, అరికెలు, రాగి, జొన్న,కొర్రలతో తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు.నాణ్యతతో కూడిన చిరుధాన్యాలతో చేసిన వివిధ రకాల టిఫిన్స్,మీల్స్ ను అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్, గోదాల రంగారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రావుల రాంబాబు,గోపాల్ రెడ్డి, పంతంగి దశరథ, నాగుల వాసు, మాజీ కౌన్సిలర్లు అనంతల యాదగిరి, పద్మ, శబరి, దివ్య, చాయ్ మిల్లెట్స్ ఫౌండర్ సతీష్, డైరెక్టర్ కిరణ్, నిర్వాహకులు బైరి శ్యాంసుందర్,నాగరాజు, నరసయ్య,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మోతె లో హీరో హెూండా బైక్ షోరూం ప్రారంభం

మోతె ఆగస్టు24( ప్రజా జ్యోతి ) మండల కేంద్రంలో హుస్సేనాబాద్ గ్రామానికి చెందిన రెబ్బ



రోహిత్ ప్రారంభించిన హీరో హెూండా బైక్ షోరూం ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ అగ్రనేత సురవరానికి కాంగ్రెస్ నేతల నివాళి

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి) : సిపిఐ పార్టీ అగ్ర నాయకుడు, దిగవంగత మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులర్పించారు. ఆదివారం హైదరాబాదులోని ముగ్దుంభవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహం ప్రజల సందర్శనార్థం ఉంచారు. మునుగోడు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్, మాట్లాడుతూ రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ వ్యతిరేక ఉద్యమంలో సురవరం ముందున్నా డన్నారు. నిరంతరం పేదల కోసమే పోరాడారని కొనియాడారు. సురవరం మరణంతో ఒక వామపక్ష శిఖరం నేలకొరిగినట్లు అయిందన్నారు. జక్కలి ఐలయ్య యాదవ్ వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుక్కల నరసింహ, రాచకొండ మాజీ సర్పంచ్ కాట్రోత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు వృద్ధాశ్రయంలో పండ్ల పంపిణీ

జగిత్యాల, టౌన్,ఆగస్టు 24 (ప్రజా జ్యోతి )

జగిత్యాల నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి జన్మదిన సందర్భంగా స్థానిక జగిత్యాల పట్టణంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శివ గాయత్రి వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పేదలకు ఎన్నో



మంచి పనులు చేసి ప్రజలకు అండదండగా నిలిచినా భోగ శ్రావణి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పాత రమేష్, దూరిశెట్టి మమత, కాశెట్టి తిరుపతి, బద్దెల గంగారాజం, డీటి వెంకటేష్,కుర్మా రమేష్, కవిత మధురిమ, వద్లూరి హరీష్,ముని రాజు,రవి, హేమంత్ శీను రామ్ కుమార్ వంశీ రవీంద్ర చిన్ను రజినిస్ సాయి విష్ణు మరియు బోగ శ్రావణి అక్క యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫూట్ బాల్ పోటీలకు జ్యోతి హైస్కూల్ విద్యార్థులు

జగిత్యాల టౌన్, ఆగస్ట్ 24, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం లోనీ జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన విద్యార్థులు 64 వ సుబ్రతో కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ 2025 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు 2025 ఆగస్ట్ 22న జగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జగిత్యాల జిల్లా ఫుట్‌బాల్ సెలెక్షన్లలో ప్రతిభ కనబరచి రంగారెడ్డి జిల్లా లోనీ ఇబ్రహీం పట్నం లో గల



గురుకుల విద్యాపీఠం హై స్కూల్ లో 2025 ఆగస్ట్ 25,26 వ తేదీల్లో జరిగే సబ్ జూనియర్ బాయ్స్ (యూ–15) లో 15 మంది మరియు జూనియర్ బాయ్స్ (యూ–17) విభాగాలలో 15 మంది రాష్ట్ర స్థాయి సుబ్రతో కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్%–%కమ్%–%సెలెక్షన్స్‌లో ఎంపిక అయ్యారు.

ఈ సందర్భం గా జ్యోతి హై స్కూల్ ఐ ఐ టి అకాడమీ డైరెక్టర్ బియ్యాలహరిచరణ్రావుమాట్లాడుతూ మా విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం మా పాఠశాలకు చాలా గర్వకారణం విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం పాఠశాల ప్రత్యేకత అని అన్నారు రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మా విద్యార్థులు ప్రతిభతో రాణిస్తారని నమ్ముతున్నాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ..

జగిత్యాల టౌన్, ఆగస్ట్ 24 ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలో చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ఆదివారం(భానువాసరే ) భాద్రపద మాసం శుక్ల పక్షం, పాడ్యమి పర్వదినం సందర్భంగా భక్తుల చే ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు సూర్య భగవానుని విశిష్టత గూర్చి వివరిస్తూ ఆదివారం %–% సూర్య భగవానుని



ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.

తదియపర్వదినంపురస్కరించుకొనిశ్రీసూర్యధన్వంతరిదేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది అని తెలిపారు ఈ కార్యక్రమములో

ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, ధర్మకర్త భారతాల రాజసాగర్,చెన్నూరిశ్రీధర్,నాగేశ్వర్, సత్యనారాయణ,రాజేష్, కృష్ణవేణి, రాజు, సాయి కృష్ణ, సత్య నారాయణ,అర్చకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుకోకుండా ఫేస్ బుక్ మిత్రులు కలయిక

జగిత్యాల రూరల్, ఆగస్ట్24, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలో అనుకోకుండా మనం ఫేస్ బుక్ మిత్రులు కలయిక హైదరాబాద్ కి చెందిన వంశీకృష్ణ సంధ్యారాణి వారి కుటుంబ సభ్యులతో ధర్మపురి దర్శనానికి వెళు తున్న సమయంలో మార్గ మధ్యలో ఉన్న జగిత్యాల లో టీ త్రాగడం కొరకు ఆగిన సమయంలో జగిత్యాల మిత్రులు వేణు వీరిని



చూసి గుర్తు పట్టి వారితో మాట్లాడరు అలాగే వేణు తన ఫేస్ బుక్ మిత్రులకు తెలుపగ వారు దేవేందర్ ,పావని, సురేష్, చింటూ కలిసి కొంత సమయం వీరితో గడిపారు ఇలా కలవడం చాలా ఆనందంగా ఉంది అని ప్రతిరోజు పోన్ లోనే చూస్తున్నాం కానీ ఇలా కలవడం ఆనందంగా ఉంది అని తెలిపారు

## వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు అవగాహన సదస్సుల తో పాటు సీనియర్ సిటీజేన్స్ ముప్పై ఆరుగురికి సన్మానం

జగిత్యాల,టౌన్, ఆగస్టు 24(ప్రజా జ్యోతి): వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల ఆత్మహత్యల నివారణ–పిల్లల బాధ్యత,ప్రభుత్వ చట్టాలు,వృద్ధుల సంరక్షణ చట్టం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు.తమ పిల్లలతో ఇబ్బందులు పడుతున్న వృద్ధుల కేసుల పరిష్కారంలో కృషి చేస్తున్న 36 మంది సీనియర్ సిటీజేన్స్ సంఘ ప్రతినిధులను సన్మానించారు.అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్య చేసుకున్నా విచారణ జరపాలని పోలీసు అధికారులను కోరారు.వృద్ధుల ఆత్మహత్యలకు పాల్పడకుండా వారి పిల్లలు బాధ్యత వహించాలన్నారు.స్వంత ఇంటి లో నుంచి గెంటివేయడం,వృద్ధుల వసతి గృహాలు,అనాధ శరణాలయాల్లో నెట్టి వేయడం,ఆస్తులను బలవంతంగా పిల్లలు తమ పేరిట రాయించుకొని కూడా పోషించక పోవడంతో తీవ్ర మానసిక వేదనకు



గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటి నివారణకు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో జిల్లా,డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వృద్ధుల ఆత్మహత్యల నివారణకు జిల్లా,డివిజన్ ,మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక మానసిక వైద్య నిపుణుడిని నియమించాలన్నారు. సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డుల జారీని సంక్షేమ శాఖ పునరుద్ధరించాలని,వృద్ధుల కేసుల దరఖాస్తులని ఆన్ లైన్లో సమర్పించాలని ఇటీవల సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసి తెల్ల కాగితం పై దరఖాస్తులు గతం లో వలె అధికారులు స్వీకరించాలని తమ అసోసియేషన్ తరపున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరారు.ఈ సదస్సులో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, కౌన్సిలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ ,,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,, యువజన సంఘాల జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమా చారి , మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,కరుణ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధికి రోడ్డు విస్తరణతో శ్రీకారం

- **ఆలయ నిర్మాణంపై సిఎం ప్రత్యేక శ్రద్ధ**
- **ఆలయ నిర్మాణానికి రూ. 150 కోట్లు మంజూరు**
- **మూలవాగు నుంచి ఆలయ వరకు ఉన్న రోడ్డు నిర్మాణ పనులకు రూ. 6 కోట్ల 45 లక్షలతో శంకుస్థాపన**
- **ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
- **హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్**

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు –24( ప్రజా జ్యోతి ) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ ప్రధాన రహదారి నిర్మాణంతో శ్రీకారం చుట్టామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రూ. 6 కోట్ల 50 లక్షలతో 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ హాజరయ్యారు

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వేములవాడ పట్టణ వాసులు, రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల భక్తులు, ప్రజలు 54 ఏండ్లుగా ఎదురు చూస్తున్న వేములవాడ మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం దాకా రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మిస్తామని ఇచ్చిన హామీ నేడు అమలులోకి తీసుకు వచ్చామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కోడేని కట్టేసే ఆనవాయితీ రాజన్న ఆలయంలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి మాసంలోనే వీటీడీఏ సమావేశం ఏర్పాటు చేసి మళ్లీ పోయిన రూ. 20 కోట్ల నిధులను తిరిగి తెప్పించి బద్ధిపోచమ్మ దగ్గర అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని గుర్తు చేశారు.

ఏది ఎప్పుడు చేయాలో మాకు తెలుసు.

రోడ్డు వెడల్పు సమయంలో కొందరు నాయకులు వచ్చి అటు ఇటు నడిచి పనులు ఎప్పుడు ప్రారంభం చేస్తారో చెప్పాలని ప్రకటనలు చేశారని, ఏది ఎప్పుడు చేయాలో తమకు తెలుసని స్పష్టం చేశారు. ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని వివరించారు. భూ నిర్వాసితుల కోసం రూ.47 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేసి పనులు ప్రారంభం చేశామని తెలిపారు. రోడ్డు వెడల్పులో భూములు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. వారిని ఎల్లవేళలా గుర్తు చేసుకుంటాం వారికి 2013



భూసేకరణ చట్టం ద్వారా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు.

2014 ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో

2014 ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో ప్రస్తుతం కూడా అలానే ఉందని, తాము ఎప్పుడూ కూడా రాజన్న ఆలయానికి నిధులు కేటాయిస్తామని చెప్పలేదని గుర్తు చేశారు.

రెండు కండ్లుగా అభివృద్ధి

వేములవాడ పట్టణం ,రాజన్న ఆలయం రెండు కండ్లుగా అభివృద్ధి చేస్తామని, వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని విప్ ప్రకటించారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకోవడానికి ప్రజాప్రభుత్వం రూ. 150 కోట్లు బడ్జెట్లో కేటాయించడం జరిగిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి నా ఒక్కడి ఎజెండా కాదని, ఇది సమస్త రాజన్న భక్తుల ఎజెండా అని వివరించారు. గత సంవత్సరం నవంబర్ 20వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని 8 మంది మంత్రుల చేతుల మీదుగా వేములవాడలో సుమారు రూ. 1000 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని విప్ గుర్తు చేశారు.

అధునాతన పద్ధతుల్లో

శృంగేరి పీఠాధిపతులు, వేములవాడ పట్టణ ప్రజలు, వాస్తు పండితులు, ప్రముఖుల ఆలోచనలు సలహాలు సూచనలు తీసుకున్నామని వివరించారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణంతోపాటు అధునాతన పద్ధతుల్లో లైటింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేస్తామని, జిల్లా యంత్రాంగం, కలెక్టర్ సందీప్ కుమార్ నేతృత్వంలో అధికార యంత్రం పనులను చురుగ్గా పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. నేడు ప్రారంభం చేసిన పనులే ఈ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెప్పడానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో ఉన్నారని తెలిపారు. త్వరలోనే 76 కోట్లతో రాజన్న ఆలయ మొదటి దశ అభివృద్ధి పనులు ప్రారంభించనున్నామని,

ఇప్పటికే అగ్రిమెంట్లు పూర్తయి నమూనాలు త్వరలోనే రానున్నాయని వెల్లడించారు. రూ.35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణనికి టెండర్ పూర్తయింది త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు శీఘ్రదర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తామని,

నేటి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న వేములవాడ పట్టణ ప్రజలకు రాజన్న భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో రాధా భాయి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తరలిపోనున్న సెంటినరీ కాలనీలోని యూనియన్ బ్యాంకు

రామగిరి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :

కార్మికులు, గ్రామస్తులకు సౌకర్యంగా 30 ఏళ్లుగా సెంటినరీ కాలనీ సీ–2 క్వార్టర్లలో కొనసాగుతున్న రత్నాపూర్ శాఖ యూనియన్ బ్యాంకును తరలించేందుకు అధికారులు సిద్ధమవ్వడం వినియోగదారుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. బ్యాంకును ఒక ప్రైవేట్ ఇంటికి మార్చే ఒప్పందం జరిగినట్టు సమాచారం. మొదటగా ఈ శాఖ 40 ఏళ్ల క్రితం రత్నాపూర్ గ్రామంలో ఆంధ్రా బ్యాంక్ పేరుతో స్థాపించబడింది. కానీ ఆ సమయంలో నక్సలైట్ల దాడిలో ధ్వంసమవడంతో సీ–2 క్వార్టర్‌కి తరలించారు. ప్రస్తుతం ఆ భవనానికి మరమ్మత్తులు లేవన్న కారణంతో మరో ప్రదేశానికి మార్చాలని అధికారులు నిర్ణయించారు. అయితే ఇదే సెంటినరీ కాలనీలో ఎస్‌బీఐ ఎన్.సి క్వార్టర్లలో కొనసాగుతుండగా, అక్కడ మరమ్మత్తులు జరుగుతున్నా యూనియన్ బ్యాంకును మాత్రమే తరలించడమేంటి? అన్న ప్రశ్న వినియోగదారులు లేవనెత్తుతున్నారు. మరోవైపు, బేగంపేట గ్రామంలో ఉండవలసిన బ్యాంకు రత్నాపూర్ పరిధిలో కొనసాగుతుండగా, ఇప్పుడు రత్నాపూర్ శాఖను బేగంపేట బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు యూనియన్ బ్యాంక్ శాఖలను కిలోమీటర్ దూరంలోపే ఏర్పాటు చేయడం వెనుక అధికారుల అతి ఉత్సాహమే కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులకు అసౌకర్యం కలిగించే ఈ చర్యపై వెంటనే విచారణ జరిపి, సెంటినరీ కాలనీలోనే బ్యాంకు కొనసాగేలా చూడాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం రాగంపేట లో నిరుపేద కుటుంబానికి చెందిన కల్లేపల్లి పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.కాగా



గ్రామానికి చెందిన పేరం కిషన్ ఆదివారం మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ మామిడి లతారాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, దీకొండ అంజయ్య, పోచమల్లయ్య, వెంకటయ్య, బండ అంజయ్య, దీకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అరెస్ట్

చొప్పదండి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ను ఆదివారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నియోజకవర్గం లో మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర సందర్భంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.



ప్రజల్లోకి రావడానికి అరెస్టులు చేస్తే తప్ప రాలేని పరిస్థితిలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని రవిశంకర్ అన్నారు. ప్రజా పాలన అంటూ ప్రజలను గృహ నిర్బంధంలో ఉంచడం అర్థం లేనిదని విమర్శించారు. చొప్పదండిలో కూడా స్థానిక బి ఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. ఆరు గ్యారెంటీల అమలులో విఫలమయ్యారని ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు.

## లింగాపూర్ లో ఉచిత మెడికల్ క్యాంప్ నేడు

గోదావరిఖని , ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)

లింగాపూర్ గ్రామం గవర్నమెంట్ స్కూల్ లో సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం. గం.9 నుండి ప్రారంభమయ్యే ఈ వైద్య శిబిరంలో జ్వరం,బీపీ,షుగర్ లతదితర జనరల్ పరీక్షలు చేసి తగిన మందులు అందజేయనున్నట్లు



పేర్కొన్నారు.లింగాపూర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జనహిత పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని , ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)

రామగుండం ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి జనహిత పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించారు.ఆదివారం ఉ



ప్పరమల్యాల నుంచి కొడిమ్యాల వరకు,అక్కడినుంచి మధుర నగర్ క్రాస్ రోడ్ వరకు పాదయాత్ర రూట్‌ను స్వయంగా సందర్శించారు.స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అన్ని ఏర్పాట్లను సమీక్షించారు.జనహిత పాదయాత్రలో ప్రజలు భారీగా పాల్గొని తమ ఆశయాలను,అభిప్రాయాలను వ్యక్తపరచాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.ప్రజల సమస్యలు పరిష్కరించడమే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు.

## మాజీ కార్పొరేటర్ జంగం భాస్కర్ తండ్రి జంగం వెంకయ్య ఇటీవల పరమపదశించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.





నేలకొండపల్లి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ%శీ% ఖమ్మం రూరల్ పాటివారి గూడెం గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ జంగం భాస్కర్ తండ్రి జంగం వెంకయ్య ఇటీవల పరమపదించిన విషయం,తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న ముఖ్య నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ సాధు రమేష్ రెడ్డి మద్ది మల్లారెడ్డి ప్రతాపనేని రఘు, అప్పారావు,షేక్ సైదులు,గుత్త నరేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు...

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### 57వ డివిజన్ లో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు,ఆదివారం ఖమ్మం 57వ డివిజన్ రమణ గుట్ట ప్రాంతంలో 2 కోట్ల 36 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 57వ డివిజన్ ప్రాంతంలో పేదలు ఎక్కువ ఉన్నారని స్థానిక నాయకులు కోరగా ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను అధికంగా ఇక్కడ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో 2000 ఇండ్లు మంజూరు చేస్తే కేవలం 57వ డివిజన్ పరిధిలో 200 పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సాధ్యం ఉన్నంత వరకు కృషి చేస్తామని అన్నారు.రాజకీయాలకతీతంగా నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చూడాలని, డివిజన్ లో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిన్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని,



ఒకసారి చేసిన అభివృద్ధి పని పది కాలాల పాటు నిలిచి పోవాలని అన్నారు.పాఠశాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని,వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు,సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు,రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను పేదల ఇంటి వద్దకు వెళ్లి అందించాలని అన్నారు.కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ పేదల అభివృద్ధి,సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి తుమ్మల కృషి ఫలితంగా 230 మంది లబ్ధిదారులకు 57వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా, రేషన్ కార్డులను జారీ చేశామని అన్నారు.ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, ఇండోర్ పట్టణంలో పాటిస్తున్న పారిశుధ్య చర్యలను మన ఖమ్మం నగరంలో కూడా అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. మురుగు కాల్వలలో ప్లాస్టిక్ కవర్లు పడేయవద్దని అన్నారు.అనంతరం మంత్రి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి.రంజిత్,ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ,ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక హక్కులకు భంగం వాటల్లే చట్టాలను పోరాటాల ద్వారా తిప్పికొట్టాలి

### రాజ్యాంగ విలువలను కాపాడుకోకపోతే దేశ మనుగడకే ప్రమాదం

### పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

బోనకల్,ఆగష్టు24,(ప్రజాజ్యోతి):

రాజ్యాంగ విద్య ప్రజలకు అందిస్తే కొందరికి ప్రమోదంగా ఇంకొందరికి ప్రమాదంగా ఉంటోందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు.ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో రాజ్యాంగ అధ్యయనం – ఎవరికి ప్రమోదం?ఎవరికి ప్రమాదం?అనే అంశంపై మాట్లాడారు.ప్రకృతి విధ్వంసం లేని,అందరికీ సమాన అవకాశాలు కల్పించే అభివృద్ధిని కోరుకునేవారు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పోరాడుతున్నారన్నారు.పౌరులకు హక్కులతో పాటు విధులను,బాధ్యతలపై అవగాహన కల్పిస్తే చైతన్యం పెరిగి మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యార్థులు, ప్రజలు,అధికారులు, పాలకులు,న్యాయకో





విదులు ఇలా అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని రాజ్యాంగ విలువలను కాపాడుకోకపోతే దేశ మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు.ప్రజాస్వామ్యం మెరుగుపడాలంటే ఓటు విలువను ప్రచారం చేయాలని ఎన్నికల సంఘం స్వతంత్రంగా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలన్నారు.పెట్టుబడిదారులే నేరుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే చట్టాలు దుర్వినియోగం కావడమే కాకుండా కొత్త చట్టాలు వారికి అనుకూలంగా చేసుకుంటారన్నారు,ఈ పరిస్థితి విషమంగా తయారుకాకూడదంటే ప్రజలు చైతన్యం పెంచుకుని సరైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. ఎవరైతే లాభాల వేటలో ప్రకృతి విధ్వంసం సృష్టిస్తారో, ఎవరైతే సమాజంలో అసమానతలు,మౌఢ్యం ఉండాలనుకుంటారో,అవినీతి,అరాచకాలు సృష్టిస్తారో, అధికార దుర్వినియోగానికి పాల్పడతారో వారు రాజ్యాంగ విలువలు ప్రజలకు తెలియకూడదని,ప్రజలు చైతన్యం కాకూడదని కోరుకుంటారన్నారు. ప్రజలు చైతన్యం పొందితే వారికి ప్రమాద ఘంటికలు మోగినట్లేనన్నారు.రాజ్యాంగం మౌలిక స్వరూపం మార్చే కుట్రలు, ప్రాథమిక హక్కులకు భంగం వాటల్లే కుట్రపూరిత చట్టాలను తెచ్చే ప్రయత్నాలను ప్రజాస్వామిక వాదులు ప్రజల మద్దతుతో పోరాటాల ద్వారా తిప్పికొట్టాలన్నారు.స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ లో చింతలచెరువు కోటేశ్వరరావు,దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్,బంధం శ్రీనివాసరావు,జొన్నలగడ్డ సునీత,ఎరగాని కృష్ణవేణి, చలమల హరి కిషన్ రావు,బొప్పాల రమేష్,బూర్గుల అప్పాచారి,గండు సైదులు,ఉప్పర శ్రీను,పిల్లలమర్రి వెంకట అప్పారావు,చేపూరి వెంకటేశ్వర్లు,బోయినపల్లి పున్నయ్య,షేక్ సిలార్,గుగులోతు నరేష్,పెద్దప్రోలు కోటేశ్వరరావు,తేనె వెంకటేశ్వర్లు,బి గోపి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు విక్రయం

### ఉద్యోగ, సహకార సంఘాలు,స్వచ్ఛంధ సంస్థలకు చక్కటి అవకాశం

### అందుబాటులోని ధరల్లో మధ్యతరగతి ప్రజలకు ఇంటి వసతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లిలోని అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును ఉన్నది ఉన్నట్లుగా ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో జలజ టౌన్ షిప్ పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నిర్మాణానికి అయిన ఖర్చుతోనే ఈ బహుళ అంతస్తుల సముదాయంతో ఉన్న ప్రాజెక్టు మొత్తాన్ని లాటరీ ద్వారా కేటాయించనున్నారు. వివిధ సహకార సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బిల్డర్లు,డెవలపర్లు,జాయింట్ వెంచర్లు ఇలా గ్రూప్ హౌ సింగ్ పథకాలపై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ జూలై 22 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబరు 8 వ తేదీన లాటరీ విధానంలో కేటాయించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్టును గురించి తెలుసుకునేందుకు పలు సంఘాల ప్రతినిధులు ఇతరులు అనేక మంది వస్తున్నారు.సుమారు 9.22 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టులో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు ఉన్నాయి. ఒక్కో ఫ్లోర్ లో 8 ఫ్లాట్లతో ప్రాజెక్టు మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నాయి. వీటి పనులు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి.ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 60 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరై పనులు కొనసాగుతుండటమే కాకుండా, మున్నేరు నదికి సమీపంలో ఉండటం ప్రత్యక ఆకర్షణతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ప్రాజెక్టు ప్రత్యేకతలని అధికారులు వివరించారు. మంచి వసతులతో మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో,నిర్మాణానికి అయిన ఖర్చును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటూ చదరపు అడుగు ధరను రూ.1150 మాత్రమే నిర్ణయించామని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. ఖమ్మం నగరానికి పశ్చిమ వైపున ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని, అంతే కాకుండా కొత్తగా ఏదులాపురం మున్సిపాలిటీగా మారడంతో,పురోభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖమ్మం లోని వివిధ ఉద్యోగ సంఘాలు, సహకార సంఘాలు, ఇతరత్రా స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వం నామమాత్రపు ధరతోనే అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ టౌన్ షిప్ లో మౌళిక వసతుల కల్పన కూడా జరుగుతుందని స్పష్టం చేశారు.ఇప్పటికే కొన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వీటిపై ఆసక్తి కనపరుస్తూ ప్రాజెక్టు ప్రాంగణంలోనే సమావేశం కూడా



నిర్వహించుకున్నారని తెలిపారు.ఇక్కడి భూములు, నిర్మించిన భవనాలపై ఎటువంటి అపోహలు వద్దని మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా లాటరీ ద్వారానే కేటాయింపులు చేస్తామన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారణకై తెలంగాణ విద్యార్థి పోరు బాట యాత్ర

### - పి డి ఎస్ యు నేతలు మునిగేలా శివ ప్రశాంత్,బి. సాయికుమార్

భద్రాచలం టౌన్, ఆగష్టు 24(ప్రజాజ్యోతి):

విద్యారంగ సమస్యల పరిష్కారణకై తెలంగాణ విద్యార్థి పోరు బాట యాత్ర ప్రారంభిస్తున్నామని పి డి ఎస్ యు నేతలు మునిగేలా శివ ప్రశాంత్,బి. సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28



డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్ డివిజన్ నాయకులు పవన్ కళ్యాణ్, ఓసు శ్రావణి, భుఖ్య మనీ భార్గవి, గూగుల్ విష్ణువర్ధన్, షేక్ అబ్దుల్ గని, గండిపల్లి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల సమితి సబర్డినేట్ అధ్యక్షులుగా విజయ్

చంద్రుగొండ,ఆగస్టు 24(ప్రజా జ్యోతి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ సమితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల అధ్యక్షుడిగా కె విజయ్ కుమార్ ను ఎన్నుకొన్నారు. ఆదివారం సుజాతనగర్ లో చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి సుజాతనగర్ జూలూరుపాడు



మండలాల్లో జిల్లా పరిషత్ పాఠశాలలో సబర్డినేట్లుగా పనిచేసే వారితో జిల్లా అధ్యక్షులు పులికంటి వెంకటేశ్వర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సబార్డినేట్ కె విజయకుమార్ను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వారితోపాటు అసోసియేట్ అధ్యక్షులుగా కే రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా కే లక్ష్మీ నర్సు, ప్రధాన కార్యదర్శి కరుణాకర్,సహాయ కార్యదర్శిగా భూక్య శేషమ్మ, కోశాధికారిగా జమలయ్య, కో ఆప్షన్ సభ్యులుగా ఎండి మైబూబ్, ఎస్ కే హమీద్, మహిళా అధ్యక్షురాలుగా లక్ష్మీ లను ఎన్నుకున్నారు.

## ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)

భద్రాచలం టౌన్, ఆగష్టు 24(ప్రజాజ్యోతి)

చర్ల వద్ద ఆదివాసి గుత్తి కోయ మహిళ పై మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేసిన దుండగులపై కఠినమైన చర్యలు చేపట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి సీతాలక్ష్మి, మందలపు జ్యోతి లు డిమాండ్ చేశారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టకూటి కోసం పనులు వెతుక్కుంటూ చత్తీస్గడ్ నుంచి చర్ల ప్రాంతానికి వచ్చిన ఆదివాసీ గుత్తి కోయ మహిళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఆటో డ్రైవర్లు సామూహిక అత్యాచారం చేసినట్లుగా వస్తున్న వార్తలపై పోలీసు అధికారులు వేగవంతంగా విచారణ చేసి అందుకు సంబంధించిన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను విజ్ఞప్తి చేశారు. సమాజంలో మహిళల పై కామాంధుల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఈ దాడులు అరికట్టేందుకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. లైంగిక వేధింపులకు గురైన ఆదివాసి గుత్తి కోయ మహిళ సంరక్షణ బాధ్యత పూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలని, ఆమెను వారి కుటుంబ సభ్యులకు చేరే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.. ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, సుబ్బలక్ష్మి, జి నాగలక్ష్మి,కనక శ్రీ, డి.నాగలక్ష్మి, కే. రాదా,జి గణపతమ్మ,సరోజినీ హలేమా పాల్గొన్నారు.



## ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక

చర్ల, ఆగష్టు 24:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో ఆదివారం ఆర్ కొత్తగూడెం పంచాయతీ పరిధిలో ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర కార్యదర్శులుగా కాకా నరసింహారావు. వర్షా సూరిబాబు. గౌరవ సలహాదారులుగా నూప రమేష్. తుర్రం రాజు. సహాయ కార్యదర్శిగా తెల్లం వినయ్. శ్యామల రామకృష్ణ లు ఎన్నికయ్యారు. అనంతరం నాయకులు అధికారులు ఆదివాసీలను చిన్న చూపు చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆదివాసులకు ఒరిగింది ఏమీ లేదని అంత శూన్యమే అని కనుక మన హక్కుల కోసం మన ఫలాల కోసం మనమే ఉ



అధ్యక్షనలో సమావేశం ఏర్పాటుచేశారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా కన్వీనర్ పరిష్క సతీష్ ఏటిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ సవలం వీరాస్వామి ఏ వీ ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూప నాగేశ్వరావు పాల్గొని మండల నూతన కమిటీ ని ఎన్నుకోవటం జరిగింది .ఆదివాసి సంక్షేమ పరిషత్ చర్ల మండల అధ్యక్షుడిగా కంగాల అభిరామ్. ప్రధాన కార్యదర్శిగా శ్యామల గోవిందు . గౌరవ అధ్యక్షులు కారం సుధాకర్. ఉపాధ్యక్షులు కొమరం సమ్మయ్య. కోశాధికారి సోయం నరసింహారావు. మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం ఆదివాసుల పరిరక్షణ కోసం ముందుండాలని అన్నారు చర్ల మండలంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చర్ల మండల కమిటీ లేక ఉద్యమం కుంటు పడే విధంగా కనబడుతుంది అని అన్నారు. అధికారులు అవకాశంగ చేసుకొని ఆదివాసి చట్టాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో పూర్తిస్థాయిలో వనరులపై సర్వహక్కులు కలిగి ఉన్న ఆదివాసి బిడ్డల జీవితాలు చెట్లు చేల మధ్యలోనే గడిచిపోతున్నది అని అన్నారు . ద్యమానికి సిద్ధం కావాలని ప్రతి ఒక్కరు ప్రశ్నించే గొంతుక గా నిలవాలని ఈ నూతన కమిటీ ఆదివాసి ప్రజల సమస్యల కోసం ముందడిగేస్తూ పనిచేయాలని కోరారు .ఈ సమావేశ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మోడెం విజయరామ్ వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి తాటి రాంబాబు దుమ్మగూడెం మండల నాయకులు బానిస రామారావు ఇరపా రాంబాబు ఆదివాసి యువత తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ యువతిపై అత్యాచారం?

### ఆటోలో వెళుతుండగా ఘటన

భద్రాచలం, ఆగస్టు 24,ప్రజాజ్యోతి :

ఆదివాసీ యువతిపై అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం ఏడుగురాలపల్లికి చెందిన ఓ 17 ఏళ్ల యువతి శుక్రవారం ఉదయం ఓ టాటామ్యాజిక్(ఆటో) లో చత్తీస్గఢ్ లోని ఆమె బంధువుల ఇంటికి వెళుతుండగా ఆటోలో ఉన్న ఇద్దరు యువకులతో పాటు ఆటో డ్రైవర్ ఆ యువతికి మాయమాటలు చెప్పి మారకద్రవ్యాన్ని సేవింపచేసి స్పృహ కోల్పోయాక ఆ యువతిని దారుణంగా అత్యాచారం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అనంతరం ఆ యువతిని రాత్రి వరకు ఆటోలో తిప్పుతూ భద్రాచలం చేరుకుని ఆ తర్వాత పాల్వంచ మండలంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మత్తులో ఉన్న యువతిని వదిలేసి పరారైనట్లు తెలిసింది. యువతికి మెలకువ వచ్చాక అటువైపుగా తిరుగుతుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి సమాచారం ఇచ్చి వారి సంరక్షణలో ఉంచారు.

ఆ యువతి చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి జరిగిన విషయాన్ని చెప్పడంతో పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేయడంతో పాటు యువతి తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని తెలిపారు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించి ఆ యువతి పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వడంలేదని పోలీసులు చెబుతున్నారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.

## అన్నదానానికి వితరణ

భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 24, ప్రజాజ్యోతి :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదానం నిమిత్తం ఖమ్మం బ్యాంకు కాలనీకి చెందిన భక్తులు పోట్ల వంశీకృష్ణ రూ.1,00,116లు వితరణగా అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి దాతల సహాయం అభినందనీయం

## ఆలయానికి 1,40,000/- రూపాయల విలువగల వెండి పాదుకలు, వెండి తోరణాల మాల బహుకరణ రామినేని వెంకటేశ్వర్లు (లండన్), శ్రీ లక్ష్మీ దంపతులు

అనంతగిరి, ఆగస్టు 24, ప్రజాజ్యోతి: అనంతగిరి మండలంలోని అమీనాబాద్ గ్రామంలో రామినేని వెంకటేశ్వరరావు (లండన్), శ్రీ లక్ష్మీ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయమునకు సుమారు లక్షా నలభై వేల రూపాయల విలువ గల స్వామివారి వెండి పాదుకలు మరియు దాసాంజనేయ స్వామి వారికి వెండి తోరణాల మాలను బహుకరించారు గ్రామంలో సన్నాయి మేళంతో స్వామి వారి పుర మాడవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి ముందుగా గణపతి పూజ చేసి దాతల చేత స్వామివారి పాదుకలు తోరణాల మాలకు అభిషేకం చేయించి తదనంతరం స్వామివారికి నూతన పట్టు వస్త్రాలంకరణ, హెూమం కార్యక్రమం ఆలయ అర్చకులు సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ ముత్తినేని కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు గుండు అప్పారావు, అయ్యప్ప మాల దీక్షాపరులు సాదే సైదయ్య, మణిదీప భక్త బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు

మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలుపెట్టింది. ఈ మేరకు ఎలాక్ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటించింది. ఎలాక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ..నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలాక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు- రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలాక్ట్రిక్ వాహనాల కంపెనీలు ఏర్పాడుతాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది.

# కష్టపడి పని చేసిన కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేదు

## ఎర్రబెల్లి అనుచరులకే కాంగ్రెస్ పార్టీలో పెద్దపీట.. ఝాన్సీ రెడ్డి తీరుతో నష్టపోతున్న కాంగ్రెస్ పార్టీ

### నిజమైన కార్యకర్తలను పార్టీని కాపాడేందుకే నా ప్రయత్నం : పెద్ది కృష్ణమూర్తి గౌడ్

జనగామ (కొడకండ్ల) ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) : పదేళ్ల ప్రతిపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనీ తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కష్టపడి, పాలకపక్షంతో పది సంవత్సరాలు పోరాడి, ఇబ్బందులు ఎదుర్కొని, ప్రతి ఇల్లు తిరిగి, పార్టీని పటిష్టపరిచి, పాలకుర్తి నియోజకవర్గం లో ప్రజలు మార్పు కోరుకుంటే ఆ మార్పు కోసం ప్రజలను చైతన్య పరచడం కోసం అహర్నిశలు కృషి చేసి, తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అహర్నిశలు కష్టపడిన నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పాలకుర్తి నియోజకవర్గం లో గుర్తింపు లేదని, పార్టీ ఇంచార్జ్, పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలు పార్టీ కార్యకర్తలను కనీసం పట్టించుకోవటం లేదని కాంగ్రెస్ బహిష్కృత నేత, దేవరుప్పుల కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, ఎఫ్ఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అమరవీరుల చౌరస్తా వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఎర్రబెల్లి దయాకర్ రావు కోసం పనిచేసి, యశస్విని రెడ్డిని ఓడించాలని పనిచేసిన ఎర్రబెల్లి అనుచరులను



కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చిన అనంతరం పార్టీలోనికి తీసుకొచ్చి వారికే ప్రాధాన్యమిస్తూ పదవులు కట్టబెడుతున్నారని, యశస్విని రెడ్డిని గెలిపించేందుకు అష్ట కష్టాలు పడ్డ కార్యకర్తలను గుర్తించడం లేదని, కనీసం పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఈ పరిణామంతో నైరాశ్యం లోకి వెళ్లిన పార్టీ కార్యకర్తలు, వేరే పార్టీలోకి వెళ్లాలనుకుంటున్న కార్యకర్తలకు, ఆత్మాభిమానంతో మనసు చంపుకొని ఇంట్లోనే ఉంటున్న కార్యకర్తలకు తాను అండగా ఉంటానని, పార్టీకి నష్టం కలవకుండా అలాంటి వారిని చేరదీసి పార్టీ పటిష్టత కోసం, భవిష్యత్తులో మళ్లీ కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచి అధికారంలోకి తేవటం కోసం తాను కృషి చేస్తున్నానని తెలిపారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన తాను అండగా ఉంటానని, వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారు పోటీ చేస్తే వారికి ఆర్థికంగా కూడా సహకరిస్తానని తెలిపారు. కార్యకర్త దెబ్బతింటే నాయకుడు దెబ్బతింటాడని, నాయకుడు దెబ్బతింటే అది పార్టీకి నష్టం జరుగుతుందని అలా జరగకూడదని తాను పార్టీ కోసం పనిచేస్తున్నానని తెలిపారు. గత ఎన్నికల సమయంలో సభలలో మైక్ లలో మాట్లాడటానికి పార్టీ నాయకులు వెనుకాడిన సందర్భంలో తాను, ధైర్యంగా ముందుకెళ్ళి మాట్లాడానని, తాను పార్టీని కార్యకర్తలను నమ్ముకుని ముందుకు సాగానని తెలిపారు. కొడకండ్లలో ఆదివారం తాను సమావేశం నిర్వహించడానికి ఒక ఫంక్షన్ హాల్ బుక్ చేసుకోగా దానిని అర్ధాంతరంగా రద్దు చేయించారని మండిపడ్డారు. సర్దార్ సర్వాయి పాపన్న నాయకత్వం చేసిన జాతి నుండి వచ్చానని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందర్నీ కలుపుకొని ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. పాలకుర్తి గడ్డ పోరాటాల గడ్డ అని ఇక్కడ చాకలి ఐలమ్మ, తాను నాయక్, షేక్ బందగి, కమ్యూనిస్టులు న్యాయం కోసం పోరాటాలు చేసిన గడ్డ అని ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ రక్షణ కోసం తాను అందరినీ కలుపుకొని ఉద్యమం కొనసాగిస్తానని తెలిపారు. పార్టీ గెలిచిన దగ్గర నుండి ఇప్పటివరకు కార్యకర్తల కోసం ఏ ఒక్క గ్రామంలో కూడా సమావేశం పెట్టలేదని, కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకోలేదని, ఇకనైనా ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలు తమ విధానాన్ని మార్చుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్న కార్యకర్తలను పట్టించుకుని పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని తెలిపారు. తనను తిరిగి పార్టీలో చేర్చుకుంటే పార్టీకి సేవలందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి నసీర్ , మొండ్రాయి మాజీ ఉపసర్పంచ్ భూక్య రవీందర్ నాయక్, తిరుమల బిక్షం, మార్గం రవీందర్, అందె సోమయ్య, నూతనకంటి రాంబాబు, జాటోతు రామ్ నాయక్, జాటోతు వెంకన్న, గట్టు బుచ్చన్న, తాడూరి సోమన్న, కోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

మొదటిపేజీ తరువాయి..

నగరంలో గణేశ్ మండపాల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రాముఖ్యత పొందిన ఖైరతాబాద్ గణనాథుడిని విగ్రహ నిర్మాణం చివరి దశకు చేరుకుంది. రాష్టంలో వినాయక చవితి సందడి మొదలైంది. మండపాల ఏర్పాటు, బొజ్జ గణపయ్య విగ్రహాల తరలింపు ప్రక్రియ ఊపందుకుంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పోలీసులు వినాయక మండపాల నిర్వాహకులకు పలు కీలక నిబంధనలు, హెచ్చరికలను జారీ చేశారు. విగ్రహాల తరలింపు, వినాయక మండపాల ఏర్పాటు, నవరాత్రుల నిర్వహణ, నిమజ్జనం తదితర సమయాల్లో కచ్చితంగా పాటించాల్సిన పలు జాగ్రత్తలను, నియమాలను సూచించారు.



# త్వరలోనే 6జీ సేవలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

దేశం వేగంగా ముందుకు వెళ్తోందని ఆయన వెల్లడించారు. గత ఐదు నుండి ఆరు దశాబ్దాలుగా భారతదేశం సెమీకండక్టర్ రంగంలో అవకాశాలను కోల్పోయిందని మోడీ అన్నారు. “భారతదేశంలో సెమీకండక్టర్ తయారీ 50-60 సంవత్సరాల క్రితమే ప్రారంభమై ఉండేదని మనందరికీ తెలుసు, కానీ భారతదేశం దానిని కోల్పోయింది. నేడు మనం ఈ పరిస్థితిని మార్చాం. భారతదేశంలో సెమీకండక్టర్ సంబంధిత కర్మాగారాలు రావడం ప్రారంభించాయి. ఈ సంవత్సరం చివరి నాటికి మొదటి మేడ్-ఇన్-ఇండియా చిప్ మార్కెట్లోకి వస్తుంది” అని ప్రధాని పేర్కొన్నారు. దేశ సాంకేతిక రంగ వేగాన్ని ప్రస్తావిస్తూ.. మేడ్ ఇన్ ఇండియా 6జీపై మేం వేగంగా పని చేస్తున్నాం అని ప్రధాని వెల్లడించారు. ఇండియా 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలను (%జుఎ%లు) ఎగుమతి చేయాలనే ప్రణాళికలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించారు. “భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోని 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలను ఎగుమతి చేయబోతోంది. దీనికి సంబంధించిన చాలా పెద్ద కార్యక్రమం కూడా ఆగస్టు 26న ప్రారంభం కానుంది.” అని ఆయన పేర్కొన్నారు. “సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రాన్ని అనుసరించే భారతదేశం నేడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి రేటు నుండి బయటపడేయగల స్థితిలో ఉంది” అని మోదీ అన్నారు. భారతదేశం త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, ప్రపంచ వృద్ధికి 20 శాతం దోహదపడుతుందని ఆయన అంచనా వేశారు. షిప్పింగ్, పోర్టులు, క్రీడలకు సంబంధించిన పురాతన చట్టాలను %-% విస్తృత సంస్కరణలు భర్తీ చేశాయని, పోర్టు ఆధారిత అభివృద్ధిని పెంచడానికి, నీలి ఆర్థిక వ్యవస్థను విస్తరించడానికి, కొత్త జాతీయ క్రీడా విధానం ద్వారా బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి రూపొందించిన ఆధునిక చట్రాలతో దీనిని రూపొందించామని ఆయన అన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా ఇటీవల జరిగిన శాసనసభ అంతరాయాలను ప్రధాని మోదీ ప్రస్తావించారు. ప్రభుత్వం సంస్కరణలకు కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. “ప్రతిపక్షాలు సృష్టించిన అనేక అంతరాయాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో సంస్కరణలలో నిమగ్నమై ఉంది” అని ఆయన అన్నారు.

# ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం



మొదటిపేజీ తరువాయి..

పాల్గొని ప్రసంగించారు. వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణలపై జరుగుతున్న ఈ సదస్సులో మాట్లాడుతూ బయోడిజైన్ ప్రాధాన్యతను వివరించారు. లైఫ్ సైన్సెస్‌లోనూ, వైద్యంలోనూ ప్రకృతి నుంచి నేర్చుకోవడం వల్ల తప్పులు చేయకుండా ముందుకు సాగవచ్చని సూచించారు. కృత్రిమ మేధస్సుబయోడిజైన్‌కు మంచి ఉదాహరణ అని, మానవుల మెదడును ఆధారంగా చేసుకొని కృత్రిమ మేధస్సును సృష్టించారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న “తెలంగాణ రైజింగ్ 2047” ప్రస్థానాన్ని ఆయన ప్రస్తావించారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా నిలుస్తుందని, ఈ ప్రయాణంలో మెడ్‌టెక్, వైద్య పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. హైదరాబాద్‌లో ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్, మెడ్‌టెక్ రంగాలు అత్యంత ప్రాధాన్యం కలవని సీఎం గుర్తు చేశారు. తయారీ రంగం నుంచి ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. పరిశోధన, పరీక్షలు, తయారీకి అవసరమైన అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 60కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ



కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. స్థానిక స్టార్టప్‌లు, %మీవీజు%లు గ్లోబల్ కంపెనీలతో కలిసి పనిచేస్తున్నాయని తెలంగాణ సీఎం వెల్లడించారు. ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం పరిశోధనలు చేస్తున్న డాక్టర్ నాగేశ్వర రెడ్డి, %ూ×+% హాస్పిటల్‌ను రేవంత్ రెడ్డి అభినందించారు. ఇంతకాలం మన మేధస్సు ఇతర దేశాల ప్రజల కోసం ఉపయోగించాం. ఇకపై మన ప్రజల మేలు కోసం ఉపయోగించాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.

డేటా గోప్యతను కాపాడుతూ, ప్రజల వైద్య సహాయం కోసం అవసరమైన డేటాను అందజేస్తామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యాసంస్థలు, రీసెర్చ్ సెంటర్లతో అనుసంధానం చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా పన్నులు, యుద్ధాలు, వాణిజ్య అడ్డంకులు వంటి అనిశ్చిత పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఈ సమయంలో ఆవిష్కరణలకు తెలంగాణే సరైన వేదిక అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మానవాళిని మరింత ఆరోగ్యంగా మార్చడానికి మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

## భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడి

తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరో కీలక అప్డేట్ ఇచ్చింది.. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని .. దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఐఎండి సూచనల ప్రకారం రేపు వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హెూర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. సోమవారం (25-08-25): శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం (26-08-25): శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం(27-08-25): శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. ఇదిలాఉంటే.. వచ్చే మూడు రోజులు తెలంగాణలో కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.. మరోవైపు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో పర్యాటకుల సందడి నెలకొంది. ఆదివారం కావడంతో నాగార్జునసాగర్‌కి పర్యాటకులు భారీగా తరలివచ్చారు. భారీ వర్షాలతో కొద్దిరోజులుగా నాగార్జునసాగర్‌కు ఎగువ నుంచి వరద పోటెత్తుతోంది. దాంతో.. సాగర్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. నాగార్జునసాగర్‌లో పర్యాటకుల తాకిడి పెరిగింది. సాగర్ అందాలను చూసేందుకు పర్యాటకులు క్యూ కడుతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్‌తోపాటు.. పుష్కర ఘాట్, బుద్ధవనం లాంటి ప్రాంతాలు కూడా పర్యాటకులతో నిండిపోయాయి. సాగర్‌కు వెళ్లే రోడ్లన్నీ వాహనాలతో కిటకిటలాడాయి. శివాలయం రోడ్డు, కొత్త బ్రిడ్జిపై భారీగా వాహనాలు బారులుదీరాయి.

# సురవరం పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. “కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు హార్టికల్చర్ యూనివర్సిటీకి, జైపాల్ రెడ్డి పేరు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పెట్టినట్లే, సురవరం సుధాకర్ రెడ్డి పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా త్వరలోనే మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం” అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా సంతాపం తెలిపారని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఆదర్శమని, ఆయన స్ఫూర్తిని గుర్తుంచుకుని ముందుకు సాగుతామన్నారు రేవంత్ రెడ్డి. మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుపల్లి గ్రామంలో 1942లో జన్మించిన సురవరం సుధాకర్ రెడ్డి (83) శుక్రవారం నాడు కన్నుమూశారు. 1998, 2004లో నల్గొండ లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించి ఎంపీగా కమ్యూనిస్ట్ యోధుడు సురవరం సేవలు అందించారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాలపై ఆసక్తి కలగడంతో సీపీఐలో చేరారు. తండ్రి వెంకట్రామిరెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో, స్వాతంత్ర్యోద్యమంలోనూ పాల్గొన్నారు. అదే బాటలో నడిచిన సురవరం వామపక్ష పార్టీలో చేరి



కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారు. మానవ వనరుల అభివృద్ధి కమిటీ కింద పనిచేసే ఔషధ ధర నియంత్రణ ఉప కమిటీలో సభ్యుడిగా 1998-99 సంవత్సరాల్లో చేశారు. రైతాంగం, కార్మిక సంఘాల పోరాటాలను ముందుండి నడిపిన ధీశాలి. గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల శ్రేయస్సు కోసం అలుపెరగని పోరాటం చేశారు. ప్రభుత్వాలకు తన విలువైన సూచనలు చేస్తూనే, సమస్యలపై పోరాటాలతో మార్పు తీసుకొచ్చారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీలు, కామ్రేడ్స్‌తో పాటు జాతీయ రాజకీయాల్లోనూ తీరని లోటుగా నేతలు అభివర్ణిస్తున్నారు. ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర ఆదివారం ప్రభుత్వ అధికార లాంఛనాలతో ముగిసింది. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, వేలాది మంది కార్యకర్తలు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు గాంధీ మెడికల్ కాలేజీకి దానం చేసి ఆదర్శంగా నిలిచారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్ నుంచి సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర ప్రారంభమైంది. పోలీసు బ్యాండ్ వాయిద్యాల నడుమ సాగిన ఈ యాత్రలో పార్టీ కార్యకర్తలు ఎర్ర జెండాలతో పాల్గొన్నారు. ‘కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అమర్ రహే’ అంటూ నినాదాలు చేశారు. పూలతో అలంకరించిన వాహనంపై ఉంచిన ఆయన పార్థివదేహానికి ‘లాల్ సలాం’ చెబుతూ నివాళు లర్పించారు.

సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి వద్దకు యాత్ర చేరుకున్న తర్వాత, పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గన్ సెల్యూట్ సమర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి గౌరవ వందనం సమర్పించారు.

కుటుంబ సభ్యులు సురవరం భౌతికకాయాన్ని గాంధీ ఆసుపత్రి వర్గాలకు అప్పగించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967